

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 289 సోమవారం 19 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

ప్రజల దృష్టి మళ్లించేందుకే రాష్ట్రపతి పాలన డిమాండ్

వైసీపీనే క్షేత్రస్థాయిలో గొడవలు సృష్టిస్తోందని పల్లా ఆరోపణ


జగన్‌పై ఉన్న కేసులను గుర్తు చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం



అమరావతి

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్, ప్రజల దృష్టిని మళ్లించేందుకు పన్నిన రాజకీయ ఎత్తుగడ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. ఒకవైపు క్షేత్రస్థాయిలో ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టిస్తూ, మరోవైపు శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మండిపడ్డారు. జగన్‌రెడ్డితో పాటు వైసీపీ నేతలపై ఉన్న క్రిమినల్ కేసుల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ డ్రామా - మిగతా3లో



ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారికి శిక్ష తప్పదు

- ఓటు చోరీకి మోదీ ప్లాన్.. అమిత్ షా అమలు
- సీఈసీ ద్వారా కార్యరూపం
- గోవాలోని మర్గావ్‌లో జరిగిన కాంగ్రెస్ గోయ్ రఖోన్ యాత్రలో రాహుల్ గాంధీ
- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి
- ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టేది లేదు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి..

ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు!

- ప్రవర్తనా నియమావళిని రూపొందించిన ఎన్నికల సంఘం
- కచ్చితంగా పాటించాల్సిందే
- ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని రూపొందించింది
- అభ్యర్థులు, అతని అనుచరులు, రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాల్సిందే.



అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల పోరు మొదలైంది. నగరపాలక సంస్థ ఎన్నికలకు అభ్యర్థులు నామినేషన్లు వేసి ప్రచారానికి సిద్ధమయ్యారు. అయితే ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని రూపొందించింది. అభ్యర్థులు, అతని అనుచరులు, రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాల్సిందేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇది అమలులో ఉంటుంది. అభ్యర్థులు కులాలు, మతాలు లేదా భాషల మధ్య విభేదాలు సృష్టించకూడదు. అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనకూడదు. జాతి, మతం, కులం, ప్రాంతం ప్రాతిపదికగా ఓటు వేయమని అడగరాదు. ఆలయాలు, మసీదు, - మిగతా3లో



సౌదీ అరేబియాలోని భారతీయులకు అలర్ట్

- భద్రతా నిబంధనలు పాటించాలంటూ ఆదేశం
- హౌతీ తిరుగుబాటుదారుల దాడులతో సౌదీలోని భారతీయ కార్యాలయం అడ్వైజరీని జారీ
- అత్యవసర హెచ్చరికలు వస్తే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచింది

ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..

గవర్నర్‌ను కలిసిన జగన్



- స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార పక్షం అక్రమాలకు పాల్పడుతోందని ఫిర్యాదు
- ఎన్నికల ప్రక్రియకు కేంద్ర బలగాల పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ఓటమి భయంతోనే చంద్రబాబు దాడులు చేయిస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టీకరణ

అమరావతి

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కోరారు. ఆదివారం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార కూటమి అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడుతోందని, ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. సమావేశం అనంతరం జగన్ మీడియాలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంతటి అప్రజాస్వామిక వాతావరణాన్ని - మిగతా3లో

ముగిసిన గడువు



- పలుచోట్ల నామినేషన్లు వేయని వైఎస్సార్సీపీ అభ్యర్థులు
- మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పరిసమాప్తమైంది
- మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రక్రియలో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామపత్రాలు సమర్పణ
- కొన్నిచోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేదు

అమరావతి

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పరిసమాప్తమైంది. మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రక్రియలో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామపత్రాలు సమర్పించారు. కొన్నిచోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేదు. మరికొన్ని చోట్ల ఆలస్యంగా వెళ్లడంతో నామపత్రాలను అధికారులు తిరస్కరించారు. అలానే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పలు చోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు అవ్వలేదు. పల్నాడు జిల్లా గురజాలలో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఒక్క నామినేషన్ కూడా సమర్పించలేదు. అటు నిర్దేశిత గడువులోగా నామినేషన్ సమర్పించలేని కారణంగా పిడుగురాళ్ల మున్సిపాలిటీ ఛైర్మన్ పదవికి పోటీ చేసే అవకాశాన్ని వైఎస్సార్సీపీ అభ్యర్థి షేక్ అబ్దుల్లా కోల్పోయారు. 20 నిమిషాలు ఆలస్యంగా - మిగతా3లో



సీఈసీని ఎవరూ కాపాడలేరు

- వెంటనే సర్‌ను నిలిపివేయాలి
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- ఎన్నికల సంఘం వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టాలని కాంగ్రెస్ మరోసారి డిమాండ్



మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా?

- రుతుక్రమ ఆరోగ్యంపై రాష్ట్రాల నిర్లక్ష్యం
- సుప్రీం కోర్టు సీరియస్
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద రుతుక్రమ ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించిన చారిత్రాత్మక తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నిర్లక్ష్యంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం

ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

- నీటి వృథాను అరికడితేనే సంక్షోభానికి కళ్లెం!
- ఎల్‌నినో పరిస్థితుల్లో రానున్న రోజుల్లో నీటి కొరత తలెత్తే అవకాశం ఉంది
- ఈ నేపథ్యంలో నిపుణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచిస్తున్నారు



ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

-మొదటిపేజీ తరువాయి

తానెప్పుడూ చూడలేదని అన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం కేంద్ర బలగాల పర్యవేక్షణలో, సీసీటీవీ కెమెరాల నిఘాలో జరిపేలా చూడాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. వైసీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, అదే సమయంలో టీడీపీ మద్దతుదారులను లోపలికి అనుమతించి దాడులు చేయిస్తున్నారని గవర్నర్‌కు వివరించినట్లు చెప్పారు. ఈ అరాచకాలకు పోలీసులు కూడా అధికారపక్షానికే మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని, మరో 19 చోట్ల కేవలం 36 శాతం నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 8 ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. పులివెందులలో 36 వార్డులకు గాను కేవలం 19 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ ఎంపీలు అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి పట్ల వ్యవహరించిన తీరు, అభ్యర్థులపై పోలీసుల కాల్పులు, తప్పుడు కేసులు బనాయించడం వంటి అంశాలను కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. క్రియాశీలకంగా ఉన్న వైసీపీ కార్యకర్తలను భయపెట్టేందుకు బైండోవర్ కేసుల కుట్ర జరుగుతోందని జగన్ ఆరోపించారు. “ఓటమి భయంతోనే చంద్రబాబు ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారు. పోటీ చేయాలనుకునేవారికి అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. దీనిపై న్యాయపరమైన మార్గాలతో సహా అన్ని అవకాశాలను అన్వేషిస్తాం” అని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ధైర్యంగా పోరాడాలని, త్వరలోనే పరిస్థితులు మారతాయని ఆయన పిలుపునిచ్చారు.



ఈసీల నియామకంపై తప్పుచేశాం: పశ్చాత్తాపం వ్యక్తం చేసిన జగన్

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర కమిషనర్ల నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన చట్టానికి అప్పట్లో మద్దతివ్వడం తాము చేసిన పెద్ద తప్పిదమని, అందుకు ఇప్పుడు చింతిస్తున్నామని జగన్ విచారం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీయే ఎన్నికల కమిషనర్లను నియమించే ప్రక్రియను నియంత్రించకూడదని, ఈ విధానంపై ఇప్పుడు పశ్చాత్తాపం చెందుతున్నామని ఆయన అన్నారు. అంతకుముందు ఎస్ఈసీ అనిల్ పునేఠాను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా ఎన్నికల కమిషనర్లను అధికార పార్టీ నామినేట్ చేయకూడదని జగన్ స్పష్టం చేశారు. “గతంలో కేంద్రంలో అధికార పార్టీయే ఎన్నికల కమిషనర్‌ను నామినేట్ చేసే విధానానికి వైసీపీ మద్దతు ఇచ్చింది. కానీ ఆ రోజు మేము చేసిన తప్పుకు ఇప్పుడు బాధపడుతున్నాం” అని ఆయన పేర్కొన్నారు. “పరీక్ష రాసే విద్యార్థే తనకు ఇన్విజిలేటర్‌ను నియమించుకున్నట్లుగా ఈ విధానం ఉంది. ఎంత నిజాయతీపరుడైన అధికారి అయినా, నియామకం నిష్పక్షపాతంగా జరగనప్పుడు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది” అని జగన్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత నియామక పద్ధతిలో లోపాలున్నాయని జగన్ వివరించారు. ఈ విధానంలో ప్రధానమంత్రి, ఆయన నామినేట్ చేసిన మరో మంత్రికి రెండు ఓట్లు, ప్రతిపక్ష నేతకు ఒక ఓటు ఉంటుందని, దీంతో ప్రభుత్వానికి అనుకూలమైన వ్యక్తే కమిషనర్‌గా నియమితులవుతారని తెలిపారు. ఈ వ్యవస్థలో ఉన్న లోపాన్ని తాము తప్పు చేసిన తర్వాతే గ్రహించామని అన్నారు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను కాపాడటానికి పాత పద్ధతినే పునరుద్ధరించాలని, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ), ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ద్వారానే ఈసీలను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీలో సీజేఐ ఉండటం వల్ల నియామక ప్రక్రియ నిష్పక్షపాతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నియామకంలో కూడా ఇదే తరహా సంస్కరణలు తీసుకురావాలని జగన్ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లేదా టీడీపీ ప్రభుత్వం ఎస్ఈసీని నియమించకూడదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అధికార టీడీపీ కూటమి అడ్డుకుంటోందని ఆరోపిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఎస్ఈసీని ముఖ్యమంత్రి చంద్రబాబే నియమించారని, ఆయన ఆదేశాల మేరకే ఎస్ఈసీ పనిచేస్తున్నారని జగన్ ఆరోపించారు. చేసిన అనంతరం జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఎస్ఈసీని ముఖ్యమంత్రి చంద్రబాబే నియమించారని, ఆయన ఆదేశాల మేరకే ఎస్ఈసీ పనిచేస్తున్నారని జగన్ ఆరోపించారు.

ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

ఎల్‌నినో తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఇటీవల కాలంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలాశయాల్లోని భూగర్భ జలాలు క్రమంగా అడుగంటుతున్నాయి. సాధారణంగా వేసవిలో తలెత్తే నీటి సమస్య ఇప్పుడే ముంచుకొస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్న పరిమితమైన నీటి వనరులను అవసరం మేరకు మాత్రమే వాడుకుని, నీటి వృథాను అరికట్టడం ద్వారా మాత్రమే ఈ గడ్డు పరిస్థితి నుంచి బయట పడగలం. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తాగునీటిని ఇతర అవసరాలకు వాడొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

ఇతర పనులకు శుద్ధిచేసిన మురుగు జలాలు

తాగునీటేతర అవసరాల కోసం శుద్ధిచేసిన మురుగు జలాలను వినియోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరం సహా ఇతర ప్రధాన నగరాల్లో అత్యాధునిక విధానాలతో మురుగునీటిని శుద్ధి చేస్తున్నారు. వాహనాలు, ఇంటి పరిసరాల శుభ్రత, గార్డెనింగ్ తదితర అవసరాల కోసం శుద్ధిచేసిన మురుగు జలాలను ఉపయోగించాలి.

ఇలా చేయకండి!

ాంతమంది కార్లు, బైక్?లు శుభ్రం చేసేందుకు కుళాయి నుంచి వచ్చే పైపులను వాడుతుంటారు. దీనివల్ల అధికంగా నీరు వృథా అవుతుంది. అందువల్ల తడివస్త్రంతో కారు శుభ్రం చేసుకోవడం మంచిది. బకెట్‌లో నీటిని వినియోగించి తడిగుడ్డతో శుభ్రంచేస్తే 20 లీటర్లు, అంతకంటే తక్కువ నీటితోనే సరిపెట్టేందుకు అవకాశం ఉంటుంది. వాహనాలను పైపుతో కడగటం కారణంగా వాటి మూలల్లో నీరు నిలిచిపోయి తుప్పుపట్టే అవకాశం ఉంది. ఫలితంగా వాటి జీవితకాలం కూడా తగ్గిపోతుంది. నేరుగా నీటితో శుభ్రం చేయాల్సివస్తే ప్రెషర్ (ప్రవర్) వాషర్ లేదా వాటర్ స్ప్రే ఉన్న హోస్ పైపును వాడాలి.

షవర్ స్నానాలు వద్దు

షవర్‌తో స్నానం చేయడం వల్ల కూడా అధికంగా నీరు వృథా అవుతుంది. అందువల్ల బక్?ట్‌నే ఉపయోగించి స్నానం చేయడం మంచిది. షవర్‌తో స్నానం చేస్తే 100 లీటర్ల నీరు వృథా అవుతుంది.అదే బకెట్ అయితే కొంచెం నీరు సరిపోతాయి.



స్నానం చేసేందుకు టబ్‌లు వాడటం వల్ల కూడా అధికంగా నీరు వినియోగం అవుతాయి. దీనివల్ల నీరు ఎక్కువగా వృథా అవుతాయి.

నడకబాటలు, ఇంటి ఆవరణను శుభ్రం చేసేందుకు పైపులతో నీళ్లు కొట్టడం కంటే, మగ్?లు వాడి చిలకరించడం మంచిది. కుళాయి నీరు పట్టేటప్పుడు ఇంట్లోని బిందులు, పాత్రల్లో ఉన్న పాత నీరును వృథాగా పారవేయొద్దు. వాటిని మొక్కలకు పోయడం లేదా తాగునీటేతర అవసరాలకు వాడుకోవడం మంచిది. షేవింగ్ చేసుకునేటప్పుడు, బ్రష్, చేతులు శుభ్రపరుచుకునేందుకు ట్యాప్?ను తెరిచి అలానే వదిలేయకుండా మగ్?ను వినియోగించండి. తద్వారా వృథాను ఆపండి.

నీటి వృథా వద్దు

కూరగాయలు, పళ్లు కుళాయి కింద శుభ్రం చేయడం కంటే గిన్నెలో నీరు పోసి కడగండి.

మొక్కలకు ఉదయం పూట లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే నీటిని పెట్టడం ఉత్తమం. ఎక్కువ విస్తీర్ణంలో ఉండే మొక్కలకు మల్చింగ్ చేసినట్లయితే తక్కువ నీటి వినియోగం ఉంటుంది. వాషింగ్ మెషిన్లతో దుస్తులు ఉతకడం మేలు. వీటిని ఉపయోగించడం వల్ల నీరు వృథా కాదు. డిష్ వాషర్లు తక్కువ నీటిని వినియోగించుకుంటాయి. చేతితో శుభ్రంచేసినట్లయితే 90 లీటర్లకుపైగా నీరు వినియోగం అయితే, డిష్‌వాషర్ 11 లీటర్ల నీటితో శుభ్రం చేస్తుంది. కొన్నిసార్లు కుళాయిలు, ప్లష్ ట్యాంకుల్లో లీకేజీ అవుతుంటాయి. లీకయ్యే కుళాయి ద్వారా రోజుకు సుమారు 100 లీటర్ల వరకు నీరు వృథా అవుతుంది.చేతితో శుభ్రంచేసినట్లయితే 90 లీటర్లకుపైగా నీరు వినియోగం అయితే, డిష్‌వాషర్ 11 లీటర్ల నీటితో శుభ్రం చేస్తుంది. కొన్నిసార్లు కుళాయిలు, ప్లష్ ట్యాంకుల్లో లీకేజీ అవుతుంటాయి. లీకయ్యే కుళాయి ద్వారా రోజుకు సుమారు 100 లీటర్ల వరకు నీరు వృథా అవుతుంది.

బీజేపీతో వైఎస్సార్‌సీపీ దోస్తీకి శాశ్వత ముగింపేనా?

విజయవాడ : కాక్రోచ్ జనతా పార్టీ కీలక నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ జాతీయ రాజకీయాల్లో, సోషల్ మీడియా వేదికల్లో ఊహించని ప్రకంపనలు సృష్టిస్తోంది. ఢిల్లీ వేదికగా కేంద్ర ప్రభుత్వ వైఖరిపై, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ యంత్రాంగం, కేంద్ర ఎన్నికల సంఘం తీరును సిజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వేళ.. జగన్ నేరుగా ఆ పార్టీ నేతలకు సానుభూతి తెలపడమే కాకుండా, సిజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే, నేత అజింక్య షిండేలు ఆ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ ధ్యాంక్స్ చెప్పడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎలక్షన్ సిస్టమ్‌పై జగన్ చేసిన ఘాటు వ్యాఖ్యలు, పరోక్షంగా మోదీ ప్రభుత్వపు ముందస్తు అరెస్టుల వైఖరిని ఎండగట్టడం ఆయన తాజా రాజకీయ వ్యూహానికి నిదర్శనంగా మారుతోంది.గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత, విపక్షాల నిరసన తీరును ప్రస్తావిస్తూ పరిస్థితులు ఇలాగే ఉంటే మేం కూడా కాక్రోచ్‌లం అవుతాం అని జగన్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు అదే కాక్రోచ్ జనతా పార్టీ జాతీయ స్థాయిలో బీజేపీకి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో వీధిపోరాటాలు చేస్తుంటే జగన్ వారికి సంపూర్ణ అండగా నిలుస్తున్నారు. ఈ పరిణామం వైఎస్సార్‌సీపీ కేవలం తాత్కాలిక నిరసనలకు పరిమితం కాకుండా, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన యాంటీ బేస్ ను నిర్మించుకోవడానికి మానసికంగా సిద్ధపడిందనే సంకేతాలను ఇస్తోంది.అయితే ఇక్కడే ఒక పెద్ద పొలిటికల్ వైరుధ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకవైపు ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని ఢీకొట్టడానికి జగన్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు జాతీయ స్థాయిలో బీజేపీతో వైరం పెట్టుకోకుండా, కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులు, ఢిల్లీ మద్దతు కోసం గతంలో వ్యూహాత్మక మౌనం పాటించేవారు. కానీ ఇప్పుడు నేరుగా మోదీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న, మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీకి నేరుగా మద్దతు ప్రకటించడం ద్వారా బీజేపీతో జగన్ బంధం ఇక పూర్తిగా తెగిపోయినట్లేనా అనే అనుమానాలు బలపడుతున్నాయి. బీజేపీ విషయంలో పరోక్షంగా సైలెంట్‌గా ఉంటూనే, బీజేపీని తీవ్రంగా ఎండగట్టే తీవ్రవాద నిరసన గ్రూపులకు మద్దతివ్వడం వల్ల వైఎస్సార్‌సీపీ నైతికతపై సొంత పార్టీ శ్రేణుల్లోనే అనిశ్చితి నెలకొంటోంది.ఈ వైఖరి వైఎస్సార్‌సీపీ రాజకీయ విశ్వసనీయతను ప్రశ్నించేలా చేస్తోందని భావిస్తున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత ఓటు చోరీ, ఈవీఎంలు, కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాతం అంటూ జగన్ వరుసగా గొంతు విప్పుతున్నారు. కానీ, ఏపీలో 2019లో వైఎస్సార్‌సీపీ 151 సీట్లు గెలిచినప్పుడు లేని లోపాలు, 2024లో ఓడిపోగానే ఎన్నికల వ్యవస్థలోనే లోపాలు ఉన్నాయంటూ జగన్ మాట్లాడటాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఏపీ బీజేపీ నేతలు సైతం జగన్ వ్యాఖ్యలపై నిప్పులు చెరుగుతూ.. ఓడిపోతే వ్యవస్థ తప్పు, గెలిస్తే వ్యవస్థ ఒప్పా?” అంటూ ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై భిన్నమైన రాజకీయ చర్చ నడుస్తోంది. గతంలో కాక్రోచ్ జనతా పార్టీ నేత సౌరవ్ దాస్ స్వయంగా జగన్ కుటుంబానికి చెందిన భారతి సిమెంట్స్ , ఈడీ కేసులపై సంచలన ట్వీట్లు చేసిన అంశాలను నెటిజన్లు రీ-పోస్ట్ చేస్తున్నారు. గతంలో మిమ్మల్ని విమర్శించిన వారికే నేడు మద్దతు ఇస్తున్నారా? అంటూ నెటిజన్లు జగన్ ట్వీట్‌ను ప్రశ్నిస్తుంటే, మరొకవైపు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు మాత్రం ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడే ఎవరికైనా తమ నాయకుడు అండగా నిలుస్తాడని రీ-ట్వీట్లు చేస్తున్నారు.కాక్రోచ్ జనతా పార్టీకి బహిరంగ మద్దతు ఇవ్వడం ద్వారా జగన్ మోహన్ రెడ్డి ఒక పెద్ద పొలిటికల్ గ్యాంబుల్ ఆడారని చెప్పవచ్చు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో ఉన్న సత్సంబంధాలను వదులుకుని, నేరుగా ఢిల్లీ స్థాయిలో విపక్షాల వైపు నిలబడే సంకేతాలు ఇవ్వడం వల్ల రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లోనే కాక, జగన్‌పై ఉన్న వివిధ కేంద్ర దర్యాప్తు కేసుల్లోనూ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉంది. మరి జగన్ ఇకపై నేరుగా బీజేపీతోనే ఢీకొట్టేందుకు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతారో లేక వ్యూహాత్మక వెనకడుగు వేస్తారో వేచి చూడాల్సిందే. ఉన్న వివిధ కేంద్ర దర్యాప్తు కేసుల్లోనూ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉంది. మరి జగన్ ఇకపై నేరుగా బీజేపీతోనే ఢీకొట్టేందుకు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతారో లేక వ్యూహాత్మక వెనకడుగు వేస్తారో వేచి చూడాల్సిందే.



ముగిసిన గడువు

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయానికి వచ్చిన ఆయన నామినేషన్‌ను అధికారులు స్వీకరించలేదు. దీంతో వైఎస్సార్?పీ అభ్యర్థి నామనేషన్ వేయకండానే వెనుదిరిగారు.

25 మంది కౌన్సిలర్ అభ్యర్థులు

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలిరోజే ఘర్షణలు, హింసాత్మక ఘటనలతో అట్టుడికి అన్నమయ్య జిల్లా పుంగనూరు, రాయచోటిల్లో వైఎస్సార్సీపీ తరఫున ఒక్క నామినేషన్ కూడా దాఖలవ్వలేదు. పుంగనూరులో కూటమి, సీపీఐ, ఎస్?పీఐ నేతలు నామినేషన్లు సమర్పించారు. రాయచోటిలో మున్సిపల్ ఛైర్మన్ స్థానానికి, వార్డు కౌన్సిలర్ పదవులకూ వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేదు. అటు ప్రకాశం జిల్లా దర్శిలోనూ వైఎస్సార్సీపీ తరఫున అభ్యర్థులెవరూ నామినేషన్లు వేయలేదు. సమయం మించిపోవ డంతో వైఎస్సార్సీపీ ఛైర్మన్ అభ్యర్థి సహా 25 మంది కౌన్సిలర్ అభ్యర్థులు నామపత్రాలు సమర్పించకుండానే వెనుదిరిగారు. కడప మేయర్ స్థానానికీ అంతంత మాత్రంగానే నామినేషన్లు దాఖలయ్యాయి. కొన్ని డివిజన్లలో కేవలం తెలుగుదేశం అభ్యర్థులే నామినేషన్లు వేశారు. మెజారిటీ డివిజన్లలో పోటీ లేకపోవడంతో కడప కార్పొరేషన్ హస్తగతమైనట్లేని కూటమి అభ్యర్థులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలారు. “సాయంత్రం 3 గంటలకు నామినేషన్లు క్లోజ్ చేశాం. వేరే వాళ్లు 20 నిమిషాలు ఆలస్యంగా కార్యాలయానికి రావడంతో వారి నామినేషన్లు స్వీకరించలేదు. రూల్స్ ప్రకారమే నామినేషన్లు తీసుకోలేదు. దీంతో వారు నామనేషన్ వేయకండానే వెనుదిరిగారు.”

ఎన్నికల ప్రవర్తనా నియమావళి..

ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు!

-మొదటిపేజీ తరువాయి

చర్చిలను ఎన్నికల ప్రచారానికి వేదికలుగా వాడరాదు. అభ్యర్థి ప్రజా జీవితానికి సంబంధం లేని వ్యక్తిగత విషయాలను ప్రస్తావించకూడదు. వాస్తవాలను నిర్ధారించుకోకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు. అభ్యర్థులకు వ్యతిరేకంగా వారి ఇంటి వద్ద ప్రదర్శనలు, పికెటింగ్‌లు చేయరాదు. ప్రైవేట్ ఆస్తులపై అనుమతి లేకుండా జెండా పెట్టడం, పోస్టర్లు అంటించడం, నినాదాలు రాయరాదు. అనుమతి తీసుకుంటే అందుకు సంబంధించిన కాపీని ఎన్నికల అధికారికి పంపించాలి. ఒక అభ్యర్థి లేదా రాజకీయ పార్టీ కార్యకర్తలు ఎగరేసిన జెండా లేదా అంటించిన పోస్టర్లను ఇతర అభ్యర్థులు, అతని అనుచరులు తొలగించకూడదు. పాడు చేయకూడదు. అవినీతి పద్ధతులు, నేరాలకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు దూరంగా ఉండాలి.

ప్రచురణకర్త పేరు, చిరునామా లేకుండా పోస్టర్లు, కరపత్రాలు, సర్కులర్లు, ఇతర పత్రాలు ముద్రించకూడదు. ఇతర పార్టీల, అభ్యర్థుల సమావేశాన్ని అడ్డుకోరాదు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ప్రచారం చేయటం నిషిద్ధం. పోలింగ్ స్టేషన్‌కు ఓటర్లను చేరవేసేందుకు వాహనాలు ఉపయోగించకూడదు. అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు చేయరాదు. ఊరేగింపులకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి తీసుకున్న లౌడ్‌స్పీకర్లను ఉపయోగించాలి. ఒకే ప్రాంతంలో ఒకే సమయంలో సభలు, సమావేశాలకు వేర్వేరు పార్టీలు అనుమతి కోరితే ముందు కోరిన వారికే ఇస్తారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే రాష్ట్రపతి పాలన డిమాండ్

-మొదటిపేజీ తరువాయి

ఆడుతున్నారని పల్లా ఆరోపించారు. అక్రమాస్తుల కేసులో జగన్‌రెడ్డి 16 నెలల పాటు జైలులో ఉన్న విషయాన్ని, వివేకా హత్య కేసులో సీబీఐ ఎంపీ అవినాశ్‌రెడ్డిని అరెస్టు చేయడానికి వచ్చినప్పుడు ‘గొడ్డలిపార్టీ’ వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు. తమపై ఉన్న ఆరోపణలకు సమాధానం చెప్పకుండా, రాష్ట్రపతి పాలన అంటూ కొత్త నాటకానికి తెరతీయడం రాజకీయ కపటత్వమని దుయ్యబట్టారు. గత ఎన్నికల సమయంలో వైసీపీ వ్యవహరించిన తీరును ప్రజలు చూశారని, ఇప్పుడు కూడా అదే తరహాలో వివాదాలు సృష్టించి ఆ నెపాన్ని ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం ఉద్రిక్తతలు పెంచే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే ముందు, గత ఐదేళ్ల తమ పాలనలో వ్యవహరించిన తీరుపై వైసీపీ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ఎలాంటి ఆటంకాలు లేకుండా నామినేషన్ వేసేలా, ప్రతి ఓటరు భయం లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైసీపీ రెచ్చగొట్టే ప్రకటనలను నమ్మవద్దని, వాస్తవాలను గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పార్టీలు మారినా రాజకీయ భవితవ్యం..?

విశాఖపట్నం : నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదునల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదు. జై సమైక్య ఆంధ్ర పేరుతో కొత్త పార్టీ పెట్టినా ప్రయోజనం దక్కలేదు. మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినా అక్కడ కూడా పెద్దగా గుర్తింపు దక్కలేదు. చివరకు ఆయన కాషాయ కండువా కప్పుకుని బీజేపీలో చేరారు. అయినప్పటికీ ఆయన రాజకీయ భవితవ్యం మాత్రం ఇంకా ఎక్కడా మారలేదు. ఆయనకు అపారమైన రాజకీయ అనుభవంతో పాటు మంచి పాలనాదక్షత ఉంది. బలమైన సామాజిక వర్గానికి చెందిన నేతగా మంచి పేరుంది. ఎలాంటి వివాదాలు లేని నాయకుడిగా అందరికీ సుపరిచితులు అయ్యారు. అన్ని అర్హతలు ఉన్నా కూడా ఆయనను రాజకీయ సిరి ఇప్పటివరకు పలకరించలేదు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను అధికారికంగా ప్రకటించింది. ఆ జాబితాలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ఎక్కడా కనిపించలేదు. గవర్నర్లుగా ఎంపికైన వారంతా పూర్తిగా బీజేపీకి చెందిన నాయకులు కావడం ఇక్కడ విశేషం. కిరణ్ కుమార్ రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ నేపథ్యం ఉన్న నేతగా గుర్తింపు పొందారు. కాషాయ పార్టీలో ఆయనను వలస నాయకుడిగా మాత్రమే చూస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వారికే బీజేపీలో అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందనే వాదన ఉంది. రాజ్ భవన్ పదవులు దక్కాలంటే పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా ఒంటబట్టించుకోవాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏపీలో కూడా పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. కేంద్ర పెద్దలు గవర్నర్ల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. కేవలం విధేయత మాత్రమే కాకుండా పార్టీ కోసం చాలాకాలంగా కష్టపడిన వారికే పదవులు దక్కుతున్నాయి. ఈ సమీకరణాల కారణంగానే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ప్రస్తుతం ఎలాంటి కీలకమైన పదవులు దక్కడం లేదు. ఆయన ఎదురుచూపులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.సరిగ్గా ఈ కారణాల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ ప్రయాణానికి కొంత అడ్డుకట్ట పడుతోంది. ఆయన తండ్రి కాలం నుంచి కుటుంబం మొత్తం కాంగ్రెస్ సిద్ధాంతాలకే కట్టుబడి ఉంది. అదే నేపథ్యం కారణంగా బీజేపీలోకి వచ్చినా సరే పార్టీలో అంతరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయనకు 2024 ఎన్నికలలో రాజంపేట లోక్ సభ స్థానం కేటాయించారు. అది ఆయనకు అత్యంత సొంత ఇలాకా అయినప్పటికీ విజయం సాధించలేకపోయారు. రాష్ట్రంలో కూటమి గాలి వీచినా ఆయన ఓటమి పాలు కావడం గమనార్హం. దాంతో పార్టీ పెద్దలకు ఆయన మీద ఉన్న నమ్మకం కొద్దిగా సడలిపోయింది. ఎవరికి ఏ పదవి ఇస్తే ఎంత లాభం ఉంటుందో పార్టీ అధిష్టానం బేరీజు వేసుకుంటుంది. కేవలం బీజేపీ మాత్రమే కాదు ఏ రాజకీయ పార్టీ అయినా ఇదే సూత్రం పాటిస్తుంది. కేవలం పదవులు ఇవ్వడం వల్ల పచ్చే మైలేజ్ ఎంత అనే లెక్కలు చాలా ముఖ్యం. ఈ రాజకీయ లెక్కల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి ఆశించిన స్థాయి గుర్తింపును పొందలేకపోతున్నారు. భవిష్యత్తులో ఆయన ఈ అడ్డంకులను ఎలా దాటుతారనేది చూడాలి.తొలినాళ్లలో కిరణ్ కుమార్ రెడ్డి రాజ్యసభకు వెళ్లాలని తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. పెద్దల సభ ద్వారా నేరుగా కేంద్ర మంత్రి పదవిని దక్కించుకోవాలని ఆయన ప్లాన్ వేసుకున్నారు. అయితే బీజేపీలోని ప్రస్తుత రాజకీయ సమీకరణల దృష్ట్యా ఆ ప్లాన్ వర్కవుట్ కాలేదు. దాంతో ఆయన తన ఆలోచనలను మార్చుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. తనకున్న సీనియారిటీతో పాటు మాజీ సీఎం హోదాను దృష్టిలో పెట్టుకున్నారు. ఈ పదవుల కంటే గవర్నర్ పదవి అయితే చాలా మెరుగని ఆయన

కమల్ అమృత్ వాణి-290



శ్లోకం. విభిన్నతా న వైరాయ సామ్యం న చ సర్వథా।
భిన్నేష్వపి గుణేష్వేకం సౌందర్యం లోకజీవనే॥ తాత్పర్యం. ప్రపంచంలో అందరూ ఒకే విధంగా ఆలోచించరు.ప్రతి ఒక్కరి అభిరుచులు, ప్రతిభలు, అనుభవాలు భిన్నంగా ఉంటాయి.ఈ భిన్నత్వాన్ని విరోధంగా భావించకూడదు. అందరూ ఒకేలా ఉండాలని కోరుకోవడం కంటే ఒకరి ప్రత్యేకతను మరొకరు గుర్తించడం గొప్ప విషయం. వివిధ రంగులు కలిసినప్పుడే చిత్రం అందంగా కనిపిస్తుంది; విభిన్న ప్రతిభలు కలిసినప్పుడే సమాజం బలపడుతుంది. భిన్నాభిప్రాయాలను గౌరవిస్తూ పరస్పరం నేర్చుకున్నప్పుడు మన ప్రపంచం మరింత విశాలంగా,సృజనాత్మకంగా మారుతుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

-క్రికెట్ లో విన్నర్, రన్నర్ లకు ట్రోఫీలు అందజేసిన ప్రజా చైతన్య సేవా సంఘం అధ్యక్షులు గడికోట చెన్నారెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 18

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని ప్రజా చైతన్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గడికోట చెన్నారెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి రూరల్ పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామం నక్కావాండ్లపల్లి సమీపంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన వన్డే ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్‌కు ట్రోఫీలను స్పాన్సర్ చేసిన చెన్నారెడ్డి.. విజేత శ్రీరాములు జట్టుకు, రన్నరప్ రమేష్ నాయక్ జట్టుకు ట్రోఫీలను అందజేశారు. రెండు మ్యాచ్‌ల్లోనూ అద్భుతమైన ప్రతిభ కనబరిచిన బాలాజీకి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీని అందజేశారు.ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో తనను కూడా భాగస్వామిని చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులోనూ క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం విజేత, రన్నరప్ జట్ల కెప్టెన్లు శ్రీరాములు, రమేష్ నాయక్‌లు గడికోట చెన్నారెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించి విజయవంతం చేసిన క్రీడాకారులకు, అలాగే మ్యాచ్‌లు నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చిన అన్నమయ్య జిల్లా క్రీడల అధికారి చంద్రశేఖర్‌తో పాటు



ఆయన సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.....

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కలిశాభిషేకం మహోత్సవం



-అమ్మవారికి ముక్కలు చెల్లించిన మహిళా భక్తులు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 18

మండల కేంద్రమైన సింహాద్రి పురం లో గ్రామ దేవత పెద్దమ్మ ఆలయం లో 140 బిందెల తో కలశా భిషేక మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నులవండువగా ఆదివారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని 140 కలశ బిందెలు ఎత్తుకొని మహభక్తుల మంగళవాయిద్యాల



నడుమ గ్రామం లోని ప్రధాన అమ్మవారి ఆలయాల వద్దకు ఊరేగింపు గా వెళ్ళి వడి బియ్యం సమర్పించారు. అనంతరం గ్రామ దేవత పెద్దమ్మ దేవతకు108 మూలికలు సుగంధ ద్రవ్యాలకలివి జలాబి శేకం నిర్వ హించి మహిళలు భక్తిని చాటు కున్నారు. ఆదివారం శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా పెద్దమ్మ.దేవత దుర్గా దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. కార్యక్రమం లో పులివెందుల టిడిపి బిటెక్ రవి సతీమణి మారెడ్డి లాతారెడ్డి బిందె సేవలో పాల్గొని అమ్మవారికి జాలభి శేఖం నిర్వ హించారు. ప్రధాన ఆలయ అర్చక స్వామి శివ స్వామి కార్యక్రమం విజయ వంతంకావడానికి కృషి చేశారు. మహిళా భక్తులు కూడా సహ కరించడంతో విజయ వంతం అయింది. భక్తులకు అల్పాహారం తోపాటు తీర్థ ప్రసాదం వినియోగం జరిగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రాయచోటి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన టీడీపీ రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 18



రాయచోటి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాయచోటి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా రాయచోటి పట్టణ టిడిపి అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి గారు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సూచనలతో ఎటువంటి అంగు ఆర్భాటం లేకుండా ఎక్కడ కూడా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలతో కేవలం 5 మంది 6 మంది వ్యక్తులతో కలిసి వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయచోటి టీడీపీ కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బోనమల ఖాదరవల్లి గారికి మద్దతుగా ఎండీపీస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దవల్లి శేఖర్ టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

17 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



రాయచోటి కదిలించే వార్త

రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 17 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట,రైల్వే కోడూరు,సుండుపల్లె,వీరబల్లి, యర్రావారిపాలెం, కేవీపల్లి,కలకడ, కలికిరి, పీలేరు, గుర్రంకొండ, పెద్దమండెం, ఎన్. పి.కుంట,చక్రాయపేట,కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 17 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,అద్దాలు పంపిణీ చేశారు.అనంతరం కంటి ఆపరేషన్ ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు అన్నమయ్య జిల్లా పరిధిలోని గుర్రంకొండ మండలం నడిమి కండ్రిగ పంచాయతీలోని మొటుకు గ్రామానికి చెందిన దాత ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి ఆర్థిక సహకారంతో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వై.వి.ఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాషా,ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి,ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శిల్పారామంలో ఘనంగా దసరా సంబరాలు



-మొదటి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 18

పులివెందుల శిల్పారామంలో దసరా సంబరాల్లో భాగంగా ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా అలరించాయి., శ్రీ రాజా కళానిలయం, పులివెందుల మాస్టర్స్ శ్రీ బి. రాజా, శ్రీ బి. రాజేష్ ఆధ్వర్యంలో కళాకారులు వివిధ పాటలకు నృత్య ప్రదర్శనలు అందించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అమ్మవారి పాటతో ప్రారంభమైన ప్రదర్శనలు అయిగిరి నందిని, ఇరుముడి కట్టు, మల్లెపూల పలికి బంగారు పలికి, బాసింగ బాలలే, ఏశ నాగుల కట్టమీద తదితర పాటలతో కొనసాగి సందర్శకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ప్రశ్విత, హర్షిత, తమన్న, అఖిల్, రేవంత్, శ్యామ్, రాజేష్, అయాన్, అర్ధ, యశస్వి, స్వీటీ, లక్కీ, చెర్రీ, గఫూర్, జశ్వంత్ తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన సందర్శకులు కళాకారుల ప్రదర్శనలను ఆస్వాదించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమానికి ఉమా ట్రేడర్స్ -- భావన డయా బెస్ట్ రైస్, పులివెందుల వారు స్పాన్సర్‌గా సహకరించారు. ఈ కార్యక్రమాలు శిల్పారామం పులివెందుల పరిపాలనాధికారి శ్రీ బి. సుధాకర్, శ్రీ ఇస్మాయిల్ సాహెబ్, శ్రీ బి. సుబ్బారావు, శ్రీ కిషోర్ మరియు సిబ్బంది పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు , శిల్పారామం పులివెందులలో దసరా సంబరాల



సందర్భంగా వరుసగా మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు, సందర్శకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

స్థానిక సంస్థ ఎన్నికల్లో కవరేజ్ చేస్తున్న జర్నలిస్టుల రక్షణకు ముఖ్య ఎన్నికల అధికారి చర్యలు తీసుకోవాలి

-ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్, రాష్ట్ర కార్యదర్శి అల్లం రంగనాయకులు రాయల్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 18



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కవరేజ్ కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల రక్షణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్య అధికారి తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం రంగనాయకులు పేర్కొన్నారు. కడపలో ఈ మేరకు ఒక ప్రకటననుఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు ఆధిపత్యం కోసం ఒకరికొకరు దాడులు చేసుకుంటున్నారని ఈ దాడులు మితిమీరి జర్నలిస్టుల మీదికి వస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లాలోని బద్వేల్ లో మహా టీవీ విలేకరి వెంకటేశ్వర్లు పై అలాగే పులివెందుల నియోజకవర్గం లో 6 టివి విలేకరి చిన్న నరసింహులు, 10టీవీ విలేకరి రాజులపై దాడులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దాడులకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక ఈ ఎన్నికల సందర్భంలో జర్నలిస్టు రక్షణ కోసం రాష్ట్ర ముఖ్య ఎన్నిక ల అధికారి పోలీసులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయాలన్నారు. కొన్నిచోట్ల పోలీసులే విలేకరులపై దాడులు చేయడం దారుణం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్య రాష్ట్ర ఎన్నికల అధికారికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయా జిల్లాలలోని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

బలవంతపు ఎన్నికల ప్రక్రియ భవిష్యత్ పరిణామాలు అలాగే ఉంటాయి

-నామినేషన్లు వేసేందుకే యుద్ధాలు చేయాల్సిన రావడం ఘోరం

-ఆన్లైన్ నామినేషన్ ప్రక్రియను ఎలక్షన్ కమిషన్ ఆమోదించాలి

-జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 18

బలవంతపు ఎన్నికల ప్రక్రియ పరిణామాలు భవిష్యత్తులో అలానే ఉంటాయని, నామినేషన్లు వేసేందుకు యుద్ధాలు చేయాల్సి రావడం ఘోరమైన చర్య అని, ఆన్లైన్ నామినేషన్ ప్రక్రియను స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆమోదించాలని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పులివెందులలోని ఆడిటోరియం నందు వైసీపీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల్లో నామినేషన్లు వేయనివ్వకుంటే ఇక ఎన్నికలు జరిపించడం ఎందుకని, పులివెందులలో నామినేషన్లు వేసేందుకు వెళ్లిన వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులు పార్టీ శ్రేణులపై పోలీసులు లాటి చార్జ్ చర్యలు అమానుషమని, ఈ ఎన్నికలు టిడిపి వర్సెస్ వైఎస్ఆర్సిపి గా లేవని వైసిపి వర్సెస్ పోలీసుల ఎన్నికలుగా ఉన్నాయని, మున్సిపల్ కార్యాలయం 100 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ వైసీపీ శ్రేణులను అనుమతించడం లేదని, పెనుగొండ మరియు జమ్మలమడుగు నుండి వచ్చిన గుండాలకు పోలీసులు ఆహ్వానం పలుకుతున్నారని, అభివృద్ధి పనులతో ప్రజల మన్ననలను పొందలేక అడ్డదారిలో అందలమెక్కెందుకు తెలుగుదేశం పార్టీ ప్రయత్నిస్తుందని, ఫలానా టైంలో నామినేషన్లకు అనుమతిస్తామన్న పోలీస్ సిబ్బంది గడువు సమీప సమయానికి చేతులెత్తేసారని, విజయవాడ నుండి ఉన్నతాధికారుల ఒత్తిడి ఉన్నదని చెప్పారని, 19 మంది నామినేషన్లు వేయాల్సి ఉండగా అందులో 15 మంది మహిళలే ఉన్నారని పార్టీ కండువాతో డాక్యుమెంట్స్ తో నామినేషన్లకు అభ్యర్థులను మాత్రమే అనుమతించమని అడిగినప్పటికీ అవకాశం కల్పించకపోవడం పోలీసుల అసమర్థపు చర్యలకు సాక్షాలని, ఆగిపోయిన నామినేషన్లను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అభ్యర్థుల మొబైల్ నుండే స్టేట్ ఎలక్షన్ కమిషన్ కి ప్రతిపాదించడం జరిగిందని అదేవిధంగా పోలీసుల చర్యలను సాక్షాదారాలతో వీడియోలను కూడా వారికి పంపించడం జరిగిందని, ఆన్లైన్ ప్రక్రియకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ ఆమోదించి వారిని పోటీల్లో నిలవాలని, స్థానిక పోరులో



వైయస్ఆర్సీపీ శ్రేణుల ఉత్సాహాన్ని చూసే ప్రత్యర్థులు భయపడ్డారని ఏది ఏమైనా పోలీసులు ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన అధికార పార్టీ ఇబ్బంది పెట్టిన పోరాడి తీరుతామని ఇంకా ఉత్సాహంతో వని చేస్తామని, ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైనా వైకాపా శ్రేణులు చూపిస్తున్న తెగువకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేశారు.o

దుర్గాదేవి అలంకరణలో చౌడేశ్వరి దేవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 18

దశరా శరన్నవరాత్రుల మహోత్సవములు సందర్భముగా దుర్గాష్టమి కావున పులివెందులలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి వారు ఉదయం ప్రత్యేక అభిషేకములు కుంకుమార్చనలు పూజలు నిర్వహించారు. సాయంత్రము ఆలయ ప్రకారోత్సవము ప్రత్యేకముగా మహిళలచేత నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు రాజేంద్ర ప్రసాద్,ఆలయ అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి వారు మాట్లాడుతూ దశరా ఉత్సవాలు ప్రతి సంవత్సరము అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము అని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

మూడుసార్లు ఎంపీగా గెలిచిన అవినాష్ రెడ్డికి ఎన్నికల నియమావళి తెలియదా?

-పులివెందుల ఉద్రిక్తతలకు వైఎస్ అవినాష్ రెడ్డే కారణం

-మూడుసార్లు ఎంపీగా ఉన్న వ్యక్తికి నిబంధనలు తెలియవా?

-నామినేషన్ల వద్ద దౌర్జన్యాలు, ఘర్షణలు

-పులివెందులలో కూటమి గెలుపు ఖాయం

-జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 18

పులివెందులలో చోటుచేసుకున్న ఘర్షణలు, పోలీసుల కాల్పుల ఘటనలకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డే ప్రధాన కారణమని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూటమి అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొనేందుకు పులివెందులకు వచ్చిన ఆయన మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. ?మూడుసార్లు ఎంపీగా గెలిచిన అవినాష్ రెడ్డికి ఎన్నికల నియమావళి తెలియదా అని ప్రశ్నించారు. నామినేషన్ కేంద్రాల వద్దకు పరిమిత వాహనాలతో, ఐదుగురికి మించి వెళ్లకూడదన్న నిబంధనలు ఉన్నప్పటికీ,వందలాది మందితో,భారీ కాన్వాయ్‌లతో వచ్చి దౌర్జన్యాలకు దిగారని ఆరోపించారు.ఇంకా తమదే అధికారమన్న భ్రమలో ఉంటూ పోలీసులపైకే దాడులు చేసే స్థాయికి తెగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.?గత ప్రభుత్వ హయాంలో పులివెందులలో ప్రతి పక్షాలు నామినేషన్లు కూడా వేయకుండా అరాచకం సృష్టించారని,ఇప్పుడు కూటమి శ్రేణులు ప్రజాస్వా మ్యబద్ధంగా అడ్డుకోవడంతో తట్టుకోలేక హింసకు పాల్పడుతున్నారని విమర్శించారు.వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆధారాలు బయటకు వస్తుండటంతో ఓటమి భయంతోనే వైఎస్సార్‌సీపీ నేతలు ఉలిక్కిపడుతున్నారని ఎద్దేవా చేశారు.?జిల్లాలో కూటమి ఐక్యంగా ముందుకు సాగుతోందని,టీడీపీ--జనసేన--బీజేపీ ఉమ్మడి బలంతో పులివెందులలో సైతం కూటమి అభ్యర్థుల గెలుపు

తథ్యమని ఆదినారాయణ రెడ్డి స్పష్టం చేశారు.గత ఉప ఎన్నికల ఫలితాలే పులివెందులలో పునరావృతం కాబోతున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గతంలో మీలా అరాచకాలు చేసే సంస్కృతి కూటమికి లేదు

-డివిజన్లు 66.. వైసీపీ నామినేషన్లు 73.. కూటమి ప్రజాస్వామ్యానికి ఇంతకంటే నిదర్శనం కావాలా

-తుడా చైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 18 అక్టోబర్





తిరుపతి నగర మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ నివాసంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి తిరుపతి పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల అబ్జర్వర్ నూకసాని బాలాజీ గార్లతో కలిసి సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు ఇంకా తాము అధికారంలోనే ఉన్నట్లు భ్రమల్లో బతుకుతూ కలలు కంటున్నారన్నారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో మొత్తం 66 డివిజన్లు ఉంటే, ఇప్పటివరకు వైసీపీ వాళ్లే ఏకంగా 73 నామినేషన్లు వేశారు. గతంలో మీ అధికారంలో టిడిపి వాళ్ళని నామినేషన్లు కూడా వేయనీయకుండా అరాచకాలు సృష్టించినట్లు ఈరోజు మా కూటమి ప్రభుత్వం చేయడం లేదన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు మా అధినాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, యువనేత-మంత్రి నారా లోకేష్ గార్లు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు అని తెలిపారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో నూటికి నూరు శాతం కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా, తిరుగులేని మెజారిటీతో విజయం సాధించబోతోంది అని తెలిపారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి మాట్లాడుతూ..తిరుపతి కార్పొరేషన్ పరిధిలో గత రెండు రోజుల్లోనే 200కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి పక్షపాతం లేకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా పోటీ చేసేలా ఎన్నికల ప్రక్రియ సాగుతోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో చూసిన భయానక పరిస్థితులు నేడు ఎక్కడా లేవని పేర్కొన్నారు. తిరుపతి పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల అబ్జర్వర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ..ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, సజావుగా సాగేలా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ నిరంతరం దిశానిర్దేశం చేస్తున్నారని చెప్పారు. కూటమి శ్రేణులు అత్యంత సంయమనం, ఓర్పుతో వ్యవహరిస్తుంటే, వారిని రెచ్చగొట్టేందుకు వైసీపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. రాజకీయాలకు అతీతంగా ప్రశాంతంగా ఉండే పవిత్ర తిరుపతి పుణ్యక్షేత్రాన్ని వైసీపీ నేతలు తమ స్వార్థ రాజకీయాల కోసం కలుషితం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

ఉద్దేశపూర్వకంగానే వైసిపి నామినేషన్లు వేయకుండా కుట్ర

-పులివెందులలో ప్రజాస్వామ్య ఖూనీ

-పోలీసులు,అధికార పార్టీ కలిసి వ్యవహరించడం దారుణం

-నామినేషన్ గడువు ముగుస్తున్నా రానివ్వని వైనం

-మాకు న్యాయం జరగకపోతే మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్తా

-మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీల,అభ్యర్థుల తీవ్ర ఆగ్రహం

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 18:



పులివెందుల మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో చివరి రోజు సైతం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయడానికి వెళ్తున్న వారిని పోలీసులు,అధికార యంత్రాంగం దౌర్జన్యంగా అడ్డుకుంటున్నారని చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలతో పాటు ఇతర అభ్యర్థులు తీవ్ర ఆరోపణలు చేశారు.చేతుల్లో కేవలం నామినేషన్ పత్రాలు మాత్రమే ఉన్న మహిళా అభ్యర్థులను సైతం మున్సిపల్ కార్యాలయానికి రానివ్వకుండా అడుగడుగునా నిర్బంధించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలతో పాటు ఇతర అభ్యర్థులు మాట్లాడుతూ నామినేషన్లు వేసేందుకు కేవలం గంట మాత్రమే సమయం ఉందని, ఉద్దేశపూర్వకంగానే సమయం ముగిసేలా చేసి నామినేషన్లు వేయకుండా కుట్ర పన్నుతున్నారని అభ్యర్థులు మండిపడ్డారు. నిన్న స్వయంగా జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చి ఈరోజు సమయం ఇస్తామని చెప్పారని,కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని తెలిపారు.ఇళ్ల నుంచి బయటకు రాకుండా హౌస్ అరెస్టులు చేయడంతో పాటు,మహిళల కార్లను సైతం అడ్డుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. 144 సెక్షన్ పేరుతో తమను వేల మీటర్ల దూరంలోనే కట్టడి చేస్తున్నారని,అదే సమయంలో మున్సిపల్ కార్యాలయం గేట్ల వద్ద టీడీపీ నాయకులు,కార్యకర్తలు రాద్ధు,కర్రలతో తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని అభ్యర్థులు విమర్శి ంచారు. తాము ఎటువంటి ఆయుధాలు లేకుండా, ప్రశాంతంగా ఒక్కొక్కరిగా వెళ్లి పత్రాలు అందజేస్తామని చెప్పినా కూడా పోలీసులు కనికరించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా అభ్యర్థులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై లేదా అని ప్రశ్నించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని, పరిస్థితిని వివరిస్తూ ఆన్‌లైన్ ద్వారా ఎస్ఈసీకి ఆధారాలు పంపించినట్లు వైఎస్ ప్రమీల వెల్లడించారు.న్యాయం జరగకపోతే ఈ వ్యవహారాన్ని మానవ హక్కుల కమిషన్ దృష్టికి కూడా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని,ఇక్కడ జరుగుతున్న అరాచకాలు తాలిబన్ రాజ్యాన్ని తలపిస్తున్నాయని నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు.

వైభవంగా దసరా మహోత్సవాలు

-మహిషాసుర మర్దిని అలంకారంలో వాసవి అమ్మవారు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 18



పులివెందుల పట్టణ పరిధిలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతుండగా ఎనిమిదవ రోజు మహిషాసుర మర్దిని దేవి అలంకారంలో వాసవి అమ్మవారు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అమ్మవారి శాలలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ మరియు ఓలమయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు ఉభయదారుల పర్యవేక్షణలో ఉదయం అభిషేకం మహా మంగళహారతి అనంతరం ఉభేదారులచే ధన్వంతరి హోమం, రుద్ర హోమం, మహా నివేదన తదితర విశేష పూజలు కొనసాగాయి. అనంతరం సాయంకాల సమయాన వాసవి అమ్మవారు ప్రత్యేక వేదికలో మహిషాసుర మర్దిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తమ ముక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ పది రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో వాసవి అమ్మవారు వివిధ అలంకారంలో దర్శనమిచ్చునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆశించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటుచేసి అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

మహిషాసురమర్దినీ దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

వేంపల్లె అక్టోబరు 18(కదిలించే వార్త):





వేంపల్లె పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి సందర్భంగా తొమ్మిదో రోజు రాత్రి శ్రీ వాసవి మాత మహిషాసురమర్దినీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి స్నపన తిరుమంజనం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవమూర్తి మహిషాసురమర్దినీ దేవి రూపంలో భక్తులను అనుగ్రహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మా వేంపల్లె శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ఈఓ కె. సుభాష్, చైర్మన్ పీవీ రమణ, గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ కల్లూరి వెంకటస్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారికి దుశ్శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మూడవ రోజు మేయర్ స్థానానికి 24, కార్పొరేటర్ స్థానానికి 177 నామినేషన్లు దాఖలు





తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 18 అక్టోబర్

తిరుపతి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మూడవ రోజు ఆదివారం నామినేషన్ల ప్రక్రియ సజావుగా కొనసాగిందని కమీషనర్ ఎం.జయకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మూడవ రోజు మేయర్ స్థానానికి 24, కార్పొరేటర్ స్థానానికి 177 మొత్తం 201 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

నామినేషన్ల వివరాలు. మేయర్ స్థానానికి 24 నామినేషన్లు దాఖలు కాగా అందులో తెలుగుదేశం – 5, వై సి పి – 2, సి.పి.ఎం, – 2 సి.పి.ఐ – 1కాంగ్రెస్ – 1 ఆమ్ ఆద్మీ పార్టీ – 1 బి.సి.వై.పి. – 2. బి.ఎస్.పి.– 2ఇండిపెండెంట్లు – 8, మంది నామినేషన్లు దాఖలు అయ్యాయని తెలిపారు. అదే విధంగా తిరుపతి నగరపాలక సంస్థ వరిధిలోని 66 డివిజన్లకు సంబంధించి కార్పొరేటర్ స్థానాలకు 177 మంది నామినేషన్ లు దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో తెలుగుదేశం – 76 వై ఎస్ ఆర్ సి పి – 8 జనసేన – 45 బి.జె.పి. – 7 సి.పి.ఎం. – 2 సి. పి. ఐ. – 2 ఇండిపెండెంట్స్ – 36 ఇతరులు – 1 మొత్తం 177 నామినేషన్లు అందాయన్నారు

ఇదేం ప్రజాస్వామ్యం?:

-వైఎస్ సుగుణమ్మ ఆగ్రహం



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 18

ఎన్నికల నామినేషన్లు స్వేచ్ఛగా జరగనివ్వకుండా ప్రతిపక్ష అభ్యర్థుల ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని ఇది ప్రజాస్వామ్యం అని వైయస్ సుగుణమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మూడవరోజు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ దాఖలు వేయడానికి వెళుతున్న వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థులను పోలీసులు అటుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకురాలు వైఎస్ సుగుణమ్మ, ప్రమీలమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్లు కూడా వేయనీయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలివేట్టు అని విమర్శించారు. ప్రభుత్వం తమ విధానాలు బాగున్నాయని చెప్పుకుంటూనే, ఎన్నికలు స్వేచ్ఛగా జరగనివ్వకుండా ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్ వేయకుండా పోలీసులే అడ్డకట్ట వేసి లా అండ్ ఆర్డర్ తో పేరుతో మమ్మల్ని ఆపివేయడం ఎంత మటుకు న్యాయమని, ఆమె పోలీసులపై ధ్వజమెత్తారు.

కొత్తూరు చౌడేశ్వరం అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 18



సింహాద్రిపురం మండల కేంద్రం లోని కొత్తూరు చౌడేశ్వరం అమ్మవారి దేవాలయంలో సాయి ఫిజియోథెరపీ క్లినిక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయి ఫిజియోథెరపీ క్లినిక్ తరపున డాక్టర్ గన్నమంతి సాయికుమార్, ఆయన సతీమణి అశ్విని (గ్రాడీ) దంపతులు అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం సాయంత్రం అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని దంపతులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. భక్తితో అమ్మవారిని సేవిస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

గండి వీరాంజనేయ స్వామి నిత్యాన్నదాన పథకానికి రూ.50,120 విరాళం



గండి అక్టోబరు 18 (కదిలించే వార్త):

ప్రసిద్ధ గండి శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి వేంపల్లి ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ బి.ఎన్. రమణారెడ్డి ధర్మపత్ని విజయలక్ష్మి రూ.50,120 నగదు విరాళంగా అందజే శారు.ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వ హణాధికారి సి. విశ్వనాథ్, ఆలయ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విరాళదాత విజయలక్ష్మికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలను అందజోశారు. దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.

అమ్మవారికి విశేష పూజలు.. కన్నులపండువగా దివ్య అలంకారం

వేంపల్లె అక్టోబరు 18 (కదిలించే వార్త):



వేంపల్లె పట్టణంలోని స్థానిక ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలు, పుష్పమాలలు, నిమ్మకాయల మాలలతో సర్వాంగ సుందరంగా అలంకరి ంచారు.అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

వేంపల్లెలో శ్రీ చండీ హోమం.. 19న ప్రత్యేక పూజలు

-శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా హోమం నిర్వహణ

వేంపల్లె అక్టోబర్ 18(కదిలించే వార్త) :



వేంపల్లె మండలం నందిపల్లిలోని శ్రీ నందీశ్వరాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 19వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ చండీ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.అమ్మవారి అనుగ్రహం, సకల శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో ఈ హోమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హోమంలో పాల్గొనే భక్తులు యజ్ఞహవనాలకు అవసరమైన పూజా సామగ్రిని తీసుకురావాలని సూచించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. అందరూ ఆహ్వానితులేనని, భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అంగరంగ వైభవంగా
కొనసాగుతున్న దసరా వేడుకలు



సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 18

సింహాద్రిపురం లో ఆదివారం 8 వరోజు నవరాత్రి దసరా వేడు కలు వైబోగంగా కొనసాగు తున్నాయి శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయం లో శ్రీవారుబలరామ ఆవ తార సూర్య ప్రభ వాహన పల్లకి సేవ లోమాడ వీధులలో విహరించారు. పాతూరు చౌడేశ్వరి దేవీ దుర్గా దేవి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాదం లు వంపించేశారు బైపాస్ రోడ్డు నందు కొలువై ఉన్న చౌడేశ్వరి దేవీ దుర్గా దేవి గా,భక్తులకు దర్శనము ఇచ్చారు పీజియో తెరిపి డాక్టర్ శ్రీ సాయి అశ్వినీ దంవతులు అమ్మ వారికి వడి బియ్యం సమర్పించారు. మహిళలు కుంకుమార్చన పూజ లు నిర్వ హించారు ప్రసాదంగా అల్పాహారం ఏర్పాటు చేసారు. గ్రామ దేవత పెద్దమ్మ ఆలయంలో 148 బిందెల తో కలశ లతో గ్రామోత్సవం నిర్వ హించి అమ్మవారికి జాలభి శేఖం చేసారు ఆయా ఆలయాల వద్ద ప్రసాదాలు పంపిణీ చేశారు.

నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జనరల్ అబ్జర్వర్ ఎం.వరప్రసాద్.



తిరుపతి రూరల్ కదిలించే వార్త 18 అక్టోబర్

తిరుపతి నగరపాలక సంస్థ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో భాగంగా 3వ రోజు నామినేషన్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ ఎం.వరప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లను, నామినేషన్ దాఖలు ప్రక్రియను, భద్రతా ఏర్పాట్లను, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాలకు సంబంధించి కమిషనర్ ఎం.జయకృష్ణ వివరించారు.

-అబ్జర్వర్ తనిఖీ చేసిన కేంద్రాలు:

1. న్యూ మారుతి నగర్ – 22వ వార్డు నామినేషన్ కేంద్రం 2. కెనడి నగర్ – 12వ వార్డు నామినేషన్ కేంద్రం 3. రైల్వే కాలనీ – 35వ వార్డు నామినేషన్ కేంద్రం 4. స్పోర్ట్స్ కాంప్లెక్స్ – 10వ వార్డు నామినేషన్ కేంద్రం 5. జీవకోన, సత్యనారాయణపురం – 49, 50 వ వార్డుల నామినేషన్ కేంద్రాలు 6. తిరుమల రెడ్డి నగర్ – 1వ వార్డు నామినేషన్ కేంద్రం 7. నగరపాలక సంస్థ మేయర్ నామినేషన్ కేంద్రం ఈ తనిఖీల్లో ఆయన వెంట అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, లైజనింగ్ ఆఫీసర్ రాజు, తదితరులు ఉన్నారు.

కడప కార్పొరేషన్‌లో మార్పునకు నాంది..
-కూటమి మేయర్ అభ్యర్థి మట్లి సువర్ణ నామినేషన్ దాఖలు.



కడప అక్టోబర్ 18 కదిలించే వార్త

కడప నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి మేయర్ అభ్యర్థిగా మట్లి సువర్ణ కడప ఆర్డీఓ కార్యాలయంలోని నామినేషన్ స్వీకరణ కేంద్రంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి గారు పాల్గొని సువర్ణ గారికి తమ పూర్తి మద్దతు తెలిపి, అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడప నగర వికాసం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమాన్ని ప్రతి గడపకూ చేర్చేందుకు, కడప సమగ్రాభివృద్ధి మరియు స్వచ్ఛమైన పాలన కోసం కార్పొరేషన్‌పై కూటమి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం నాయకులు, కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేసి, కూటమి మేయర్ అభ్యర్థి మట్లి సువర్ణ గారితో పాటు 66 డివిజన్లలోని కార్పొరేటర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కడప మేయర్ అభ్యర్థిగా బండి మార్తమ్మ నామినేషన్ దాఖలు



కడప, అక్టోబర్ 18, కదిలించే వార్త

కడప నగర మేయర్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి జకరయ్య సతీమణి బండి మార్తమ్మ ఆదివారం కడప ఆర్డీఓ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. బండి మార్తమ్మ, బండి జకరయ్య దంపతులు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారు. బండి మర్తమ్మ 2000 సంవత్సరంలో కడప మండల ఉపాధ్యక్షురాలిగా పనిచేసి ప్రజలకు సేవలందించారు. బండి జకరయ్య 1982 సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వివిధ హోదాల్లో విశేష సేవలందించారు. ఆయన కడప నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా సేవాదళ్ చైర్మన్‌గా, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శిగా, ఏపీసీసీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. అలాగే కర్నూలు, నంద్యాల ప్రాంతాలతో పాటు తమిళనాడులోని రామనాథపురం జిల్లాకు పార్టీ ఇన్‌చార్జిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు.వారి కుటుంబానికి చెందిన బండి సుమంత్ కుమార్ సైతం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. దీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసేవలో కొనసాగుతున్న బండి మర్తమ్మ మేయర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం పార్టీ శ్రేణుల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 516 జంటలకు ఉచిత సామూహిక వివాహ మహోత్సవం --2027

-పూజ్యశ్రీ ప్రతాప్ స్వామివారి చేతుల మీదుగా దరఖాస్తు ఫారం ఆవిష్కరణ

తిరుపతి రూరల్ కదిలించే వార్త 18 అక్టోబర్



తిరుపతి లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం కాకుండా, హిందూ సంప్రదాయాల ప్రకారం తమ పిల్లల వివాహాలను వైభవంగా నిర్వహించుకోవాలనే సత్సంకల్పంతో ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 516 జంటలకు ఉచిత సామూహిక వివాహ మహోత్సవం -- 2027 నిర్వహించేందుకు సంకల్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తు ఫారాన్ని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామివారు తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామివారి ఆశీస్సులతో 2027 మార్చి 31వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు, ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా, తిరుచానూరులో నవజీవన్ కంటి ఆసుపత్రి సమీపంలోని శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ ప్రాంగణంలో ఈ సామూహిక వివాహ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు.

-పేద కుటుంబాలకు అండగా ధార్మిక సేవ

హిందూ సంప్రదాయంలో వివాహ బంధానికి అత్యంత విశిష్టమైన స్థానం ఉంది. అయితే, ప్రస్తుత వరిస్థితుల్లో వివాహ వేడుకల నిర్వహణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాలకు అండగా నిలిచి, నూతన వధూవరులు వైవాహిక జీవితంలోకి ఆనందంగా అడుగుపెట్టేలా చేయాలనే ఉద్దేశంతో ఏకవీర సేవా ఫౌండేషన్ ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో ఎంపికైన వధూవరులకు వివాహానికి అవసరమైన వస్త్రాలు, ఇతర సామగ్రిని పూర్తిగా ఉచితంగా అందజేయడంతో పాటు, సంప్రదాయబద్ధమైన వైదిక పద్ధతిలో వివాహాలు నిర్వహించనున్నారు. వివాహ మహోత్సవానికి ముందు 2027 మార్చి 30వ తేదీన నూతన వధూవరులకు మంగళస్నానాలు, వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం మార్చి 31వ తేదీన నిర్ణీత ముహూర్తంలో సామూహిక వివాహ మహోత్సవం జరగనుంది. వివాహానంతరం నూతన వధూవరులకు కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. ఈ మహోత్సవానికి విచ్చేసే వధూవరులతో పాటు వారి బంధుమిత్రులకు వసతి, భోజన సదుపాయాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.

-దరఖాస్తు చేసుకోవడానికి సూచనలు

ఈ సామూహిక వివాహ మహోత్సవంలో పాల్గొనదలచిన వధూవరులు నిర్దేశిత దరఖాస్తు ఫారాన్ని పూర్తిగా నింపి, అవసరమైన పత్రాలతో సమర్పించాలి. దరఖాస్తుతో పాటు వధూవరుల ఆధార్ కార్డులు, వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు ప్రతులను జతపరచాలి. పూర్తి చేసిన దరఖాస్తులను 2026 డిసెంబర్ 31వ తేదీలోపు అందజేయాలి. అందిన దరఖాస్తులను సంబంధిత పత్రాలతో సహా పరిశీలించి, అర్హులైన జంటలను ధ్రువీకరించిన అనంతరం తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ మహత్తర ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అర్హులైన వధూవరులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ కార్యదర్శి కే ఎన్ రాజా సభ్యులు చిత్రపు అనుమంతరావు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి రామకృష్ణ మొదలియార్ తదితరులు పాల్గొన్నారు

చివరి రోజు కూడా దౌర్జన్యకాండ కొనసాగింది

-టీడీపీ నేతలు, పోలీసుల తీరుపై బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సురేష్ ఆరోపణలు

కడప అక్టోబర్ 18 కదిలించే వార్త



స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో చివరి రోజైన ఆదివారం కూడా దౌర్జన్యకాండ కొనసాగిందని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సురేష్ ఆరోపించారు. గత మూడు రోజులుగా నామినేషన్ల సందర్భంగా ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలను చించివేయడం, దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడటం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ.. ఆరో డివిజన్ అభ్యర్థి పుటిక వెంకటరమణ గత రెండు రోజులుగా నామినేషన్ దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, నామినేషన్ కేంద్రాల వద్ద టీడీపీకి చెందిన వ్యక్తులు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ మినహా ఇతర పార్టీల నాయకులు, అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటూ, పత్రాలను చించివేస్తూ, దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పుటిక వెంకటరమణ నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లిన సమయంలో సీఐ రామకృష్ణారెడ్డి విచక్షణారహితంగా దాడి చేసి, నామినేషన్ పత్రాలను చించివేసి, అసభ్య పదజాలంతో దూషించి అవమానించారని సురేష్ ఆరోపించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి కొట్టడంతో వెంకటరమణ స్పృహ కోల్పోయారని, దీంతో వెంటనే ఆసుపత్రికి తరలించాల్సి వచ్చిందని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనే హక్కును అడ్డుకోవడం, నామినేషన్లు వేయకుండా భయపెట్టడం దారుణమని ఆయన అన్నారు. కూటమిలో బీజేపీ భాగస్వామిగా ఉన్నప్పటికీ, బీజేపీ అభ్యర్థులపైనా ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ ఘటనలకు బాధ్యులైన పార్టీ నాయకులు, సంబంధిత అధికారులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, స్వేచ్ఛగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు చేకూరి శారద, మధుసూదన్ రెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై శ్రీ మలయప్పస్వామి దివ్యదర్శనం









-సూర్యమండల మధ్యవర్తిగా

-ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించే సూర్య నారాయణస్వామి

తిరుమల కదిలించే వార్త 18 అక్టోబర్

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన ఆదివారం ఉదయం సూర్యప్రభ వాహనంపై శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఉదయం గంటలకు ప్రారంభమైన వాహనసేవలో సూర్యమండల మధ్యవర్తిగా వెలుగొందుతున్న స్వామివారిని దర్శించుకుని భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

-సూర్యప్రభ వాహనం -- సకల జీవకోటికి చైతన్యప్రదాత

సూర్యభగవానుడు సకల జీవరాశులకు చైతన్యాన్ని, ప్రకృతికి వెలుగును, జీవకోటికి శక్తిని ప్రసాదించే ఆరోగ్యప్రదాతగా పూజలందుకుంటున్నాడు. సూర్యతేజంతోనే చంద్రుడు సైతం ప్రకాశిస్తున్నాడని పురాణాలు పేర్కొంటాయి. సూర్యప్రభ వాహనంపై స్వామివారిని దర్శించుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారి విహారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీ మలయప్పస్వామివారు తిరుమాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, శ్రీమతి జానకీ దేవి, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చంద్రప్రభ వాహనంపై నర్తన కృష్ణుడి అలంకారంలో శ్రీ మలయప్పస్వామి







-చంద్రకాంతుల వెలుగుల్లో కనువిందు చేసిన శ్రీవారు

తిరుమల కదిలించే వార్త 18 అక్టోబర్

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు ఆదివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు చంద్రప్రభ వాహనంపై నర్తన కృష్ణుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. వేణుగాన లీలలను స్ఫురింపజేసే శ్రీకృష్ణుని నర్తన రూపం భక్తులను పరవశింపజేసింది. చంద్రప్రభ వాహనం -- శాంతికి, మనోప్రశాంతతకు ప్రతీక చంద్రుని చల్లని వెన్నెల ప్రకృతికి ఆహ్లాదాన్ని, మనసుకు ప్రశాంతతను అందించినట్లే, చంద్రప్రభ వాహనంపై విహరించిన శ్రీవారి దివ్యమంగళ రూపం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. వరమశివుని శిరోభూషణంగా చంద్రుడు విరాజిల్లుతుండగా, శ్రీమహావిష్ణువు వాహనంగా చంద్రప్రభ వెలుగొందడం హరిహర తత్త్వ సమన్వయాన్ని స్ఫురింపజేసే విశిష్ట ఆధ్యాత్మిక విశేషం. నర్తన కృష్ణుడి అలంకారంలో శ్రీవారి దర్శనం భగవంతుని దివ్యలీలలను స్మరింపజేసింది. చంద్రుని శీతల కాంతులు, శ్రీకృష్ణుని లీలామాధుర్యం, శ్రీవారి దివ్య తేజస్సు మేళవించిన ఈ వాహనసేవ తిరుమలలో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత ఇనుమడింపజేసింది. ఈ వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శ్రీ నన్నపనేని సదాశివరావు, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలు: వైసీపీ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

-స్థానిక ఎన్నికల నామినేషన్ల గడువు విషయంలో వైసీపీకి చుక్కెదురు
-గడువు ముగియడంతో పిటిషన్ నిరర్థకమని తేల్చిచెప్పిన న్యాయస్థానం
-నామినేషన్ల తొలిరోజు హింసాత్మకం
-అధికార పార్టీ నేతలు అడ్డుకుంటున్నారని వైసీపీ ఆరోపణలు
-ఘర్షణల నేపథ్యంలో ఎంపీ మిథున్ రెడ్డి సహా 70 మందిపై కేసులు

కదిలించే వార్త, అక్టోబర్ 18 :

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై నెలకొన్న రాజకీయ వేడి నేపథ్యంలో, వైసీపీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నామినేషన్ల దాఖలుకు గడువును పొడిగించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. వివరాల్లోకి వెళితే, నామినేషన్ల స్వీకరణకు నిర్దేశించిన గడువు ఇప్పటికే ముగిసిపోయిందని, అందువల్ల ఈ పిటిషన్ విచారణకు అర్హత కోల్పోయిందని (నిరర్థకం) హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత తాము సాధారణంగా జోక్యం చేసుకోబోమని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో నామినేషన్ల గడువు పొడిగింపు కోసం వైసీపీ చేసిన ప్రయత్నం విఫలమైంది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజైన శుక్రవారం పుంగనూరులో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య



తీవ్ర ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలకు సంబంధించి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో పాటు సుమారు 70 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా, సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించకుండా పోలీసులు నోటీసులు కూడా జారీ చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన ఎంపీ మిథున్ రెడ్డి, అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గేది లేదని, అభ్యర్థుల హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

ఎంపీటీసీల ఎంపికపై కొనసాగుతున్న కసరత్తు

-ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో ముమ్మరంగా అభ్యర్థుల ఎంపిక
-ఆత్మకూరు, అనంతపురం రూరల్ ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికపై స్పష్టత
-అన్నిచోట్లా గెలుపే లక్ష్యమన్న ఎమ్మెల్యే సునీత



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మూడో రోజు కూడా కొనసాగింది. అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. ఆదివారం కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించారు. ప్రధానంగా ఆత్మకూరు మండలం పరిధిలోని ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు, అనంతపురం రూరల్ మండలంలో కొన్ని ఎంపీటీసీ స్థానాల అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘంగా చర్చించారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల్లోని పలు కీలక స్థానాల అభ్యర్థుల ఎంపికపై ఒక స్పష్టమైన అవగాహన వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉండి, నిరంతరం అందుబాటులో ఉండే నాయకులనే అభ్యర్థులుగా ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థుల ఎంపికలో ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, స్థానిక నాయకులు, కార్యకర్తల అందరి అభిప్రాయాలను, సమీకరణాలను నిశితంగా పరిశీలించిన తర్వాతే తుది జాబితాను ప్రకటిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలు









-ఇర్రిపాకలో 8,000 మంది భవానీలు,అయ్యప్పలకు బిక్ష
-ఏర్పాటు చేసిన జ్యోతుల నవీన్
-అమ్మవారి పూనకంతో దద్దరిల్లిన ఇర్రిపాక

జగ్గంపేట అక్టోబర్ 18 (కదిలించే వార్త) :

జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు ,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకుని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ భవాని దీక్ష దారులకు, అయ్యప్ప దీక్ష దారులకు, భక్తులకు 8000 మందికి బిక్ష ఏర్పాటు చేశారు.ముందుగా వచ్చిన భవానీలందరికీ కాళ్లు కడిగి పారాణి పెట్టి, అరటి డొప్పలతో ఏర్పాటు చేసిన నమూనా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భవాని, అయ్యప్ప మాలధారణ భక్తులందరికీ బిక్ష వడ్డించి జ్యోతుల అనీష్ నెహ్రూ ప్రత్యేక తాంబూలం అందించారు.జ్యోతుల నెహ్రూ ఆయురారోగ్యాలతో ప్రజాసేవ చేస్తూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ప్రతి ఒక్కరు ఆశీస్సులు అందించారు. అమ్మవారి నామస్మరణతో అమ్మవారి పూనకలతో భక్తుల డ్యాన్సులతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో భవానీలు, అయ్యప్పలు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీ మోహిని అలంకరణ లో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నృసింహ స్వామి వారు







కదిరి పట్టణం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము – 515591, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 – 221066, 221366 email: endow-eokadiri@gov.in, ac_eo_kadiri@yahoo.co.in eb Site www.aptemples.ap.gov.in శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు –2026 శ్రీవారి ఆలయములో 11.10.2026 నుండి 20.10.2026 వరకు దశరా శరన్నవరాత్రి ఆలంకార మహోత్సవములు జరుగును దశరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా 8 రోజు నేడు 18.10.2026 వతేదిన స్వామి వారు శ్రీ మోహిని అలంకరణ లో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నృసింహ స్వామి వారు.. Follow For Official more info like & follow :- Flow to the Official links:::- https://www.instagram.com/slns_temple_kadiri/ https://www.facebook.com/LakshmiNarasimhaSwamyKadiri PageleT https://www.facebook.com/profile.php?idR100089703767794 Donations/ Sevas / Darshanam / the Below link for Official Govt Website https://www.aptemples.ap.gov.in/en-in/home search temple and type kadiri then display in Devasthanam Name...

ట్రోఫీ హాసంగా రమేష్ గౌడ్ నామినేషన్ దాఖలు



















-మాజీ ఎమ్మెల్యే అనంత స్వగృహం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన వైసీపీ శ్రేణులు
-కూటమి పాలనలో విసిగి చెందిన ప్రజలు.. వైసిపికి వట్టం కడతారు
-62 డివిజన్లకు 62 గెలుస్తామని ధీమా వ్యక్తం చేసిన రమేష్ గౌడ్
-మేయర్ అభ్యర్థిత్వాన్ని బలపరిచిన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, మాజీ మేయర్ వసీం
-కూటమి పాలనలో అనంత అభివృద్ధి కుంటుపడింది : మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్
-ఎమ్మెల్యే దగ్గుపాటి, ఆయన అనుచరులపై విమర్శలు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురం నగర మేయర్ పదవికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా చిట్టూరు రమేష్ గౌడ్ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, మాజీ మేయర్ మహమ్మద్ వసీం బలపరిచారు. ముందుగా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్.. మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్వగృహం నుంచి వైసీపీ శ్రేణులతో భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ దాఖలు చేసే నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నామినేషన్ కేంద్రానికి దాఖలు చేయడానికి రమేష్ గౌడ్ వెళ్లారు. నామినేషన్ దాఖలు చేసిన రమేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం అనంతపురం నగరాన్ని భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. నగర అభివృద్ధిని విస్మరించి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. నగర ఎమ్మెల్యే, ఆయన అనుచరులు భూ దందాలకు పాల్పడుతున్నారని, ప్రజలను బెదిరింపులకు గురి చేస్తున్నారని రమేష్ గౌడ్ ఆరోపించారు. నగరంలోని విలువైన భూముల వ్యవహారాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆయన అనుచరులు అక్రమాలకు పాల్పడుతూ నగరాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రజల ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. మన అనంతపురం నగరాన్ని మనమందరం కలిసికట్టుగా కాపాడుకుందామన్నారు. నగరంలో నెలకొన్న సమస్యలు, పాలనాపరమైన అంశాలపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మేయర్ అభ్యర్థిగా వైసీపీ తరఫున నామినేషన్ దాఖలు చేశానని.. తనకు ఒకసారి అవకాశం ఇస్తే నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, నగరంలో డ్రైనేజ్ సమస్య లేకుండా చూస్తానని, ప్రజా సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు అనంత చంద్రా రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్ర, మాజీ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, నాయకులు రిజ్వాన్, కమల భూషణ్, రిలాక్స్ నాగరాజు, నాగార్జున, పెన్నోబులేసు, మహిళ నాయకురాలు.. బిందెల శ్రీదేవి రెడ్డి, శోభ, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధిష్టానం ద్వారా ఎంపికైన బీజేపీవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుబాటి ఆజేష్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ భేటీలో ఎన్నికల్లో కూటమి తరఫున అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహాలపై ఇరు నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. నగర అభివృద్ధిని కాంక్షిస్తూ, కూటమి శ్రేణులన్నింటినీ సమన్వయం చేసుకుంటూ భారీ మెజార్టీతో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తల పూర్తి మద్దతుతో ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కూటమి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్













కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

వాల్మీకి సర్కిల్ లో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న టీడీపీ శ్రేణులు బారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుతో కలసి నామినేషన్ దాకలు చేసిన అభ్యర్థులు కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ తిమ్మరాజు కళ్యాణదుర్గం కూటమి మున్సివల్ కౌన్సిలర్ అభ్యర్థుల వివరాలు 1) 1వ వార్డు నల్లబోతుల కృష్ణమోహన్ దొడగట్ట 2) 2వ వార్డు హెచ్ హనుమంతు దొడగట్ట 3) 3వ వార్డు ఏ అన్నపూర్ణ ఒంటిమిద్ది 4) 4వ వార్డు వీ సత్యనారాయణ ఒంటిమిద్ది, దేవాదులకొండ 5) 5వ వార్డు ఊటంకి వెంకటలక్ష్మి ముదిగల్లు 6) 6వ వార్డు బంట్రోతు శైలజ ముదిగల్లు 7) 7 వ వార్డు పెంటల వాణి పార్వతీనగర్ 8) 8వ వార్డు కొండోజీ సునీత మారెంపల్లి ఈస్ట్ 9) 9వ వార్డు పీ గంగరాజు మారెంపల్లి వెస్ట్ 10) 10 వ వార్డు ఎన్ వెంకటరమణ అనంతపురం రోడ్ నుంచి టీ సర్కిల్ వరకు 11) 11వ వార్డు తిమ్మరాజమ్మ రెవెన్యూ కాలనీ 12) 12వ వార్డు రేవతి విద్యానగర్ 13) 13 వ వార్డు గోళ్ళ హసీనా బేగం గుండ్లప్పదొడ్డి 14) 14 వ వార్డు రామాంజనేయులు జయనగర్ 15) 15 వ వార్డు నాగమణి ఎర్రనేల వీధి 16) 16 వ వార్డు సుగేవల్లి త్రివేణి కమ్మూన్ చెట్ల వీధి 17) 17 వ వార్డు నల్ల నవిత వడ్డే కాలనీ 18) 18 వ వార్డు అరుణ యాదవ్ వడ్డే కాలనీ సచివాలయం నుంచి శంకరప్ప తోట19) 19 వ వార్డు పావని శంకరప్ప తోట 20) 20వ వార్డు అచ్చువల్లి అనిత ముత్యాలమ్మ గుడి వీధి సౌత్ స్కూల్ 21) 21వ వార్డు పూజారి ఆశా బోయ వీధి, సిద్దప్ప వంక వీధి22) 22 వ వార్డు వీటీ శ్వేతా మేడా వీధి 23) 23వ వార్డు బాల సోము కోట వీధి ఎడమవైపు నుంచి రిజిస్ట్రార్ కార్యాలయం వరకు 24) 24వ వార్డు ఎస్ పార్వతమ్మ కోట వీధి కుడివైపు కన్నెపల్లి రోడ్ 25) 25 వ వార్డు పూజారి మహేష్ రాచప్ప బావి వీధి 26) 26 వ వార్డు ఇమ్రాన్ ఖాన్ రాచప్ప బావి వీధి లెఫ్ట్ మారెమ్మ గుడి నియర్ 27) 27వ వార్డు పూల వెంకటేషులు కుమ్మర వీధి పాత ఎస్సీ కాలనీ 28) 28 వ వార్డు గెల్లి వెంకట కార్తిక్ ఉలిగన్న రాము ఇంటి నుంచి గాజుల వీధి, మేడా వీధి కుడివైపు 29) 29వ వార్డు జే అన్వర్ బాషా గరీబ్ నగర్, పాత మార్కెట్ 30) 30 వ వార్డు ఎమ్ ఈశ్వరమ్మ ఎస్సీ కాలనీ 31) 31వ వార్డు ఇటుకల రామాంజనేయులు ఎన్టీఆర్ కాలనీ, గరీబ్ నగర్ 32) బేరేల గోవిందప్ప గూబనపల్లి

కూటమి మేయర్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం.. టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

-అట్టహాసంగా కూటమి మేయర్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమం

-కార్యక్రమంలో పాల్గొన్న కూటమి పార్టీల అగ్రనేతలు







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురం నగరంలో కూటమి శ్రేణుల కోలాహలం మధ్య బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ నామినేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. కోర్టు రోడ్డు నుంచి టవర్ క్లాక్ మీదుగా సాగిన భారీ నామినేషన్ ర్యాలీలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నగర వీధులన్నీ కూటమి పార్టీల జెండాలతో రెపరెపలాడాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి, ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి, టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు దేవేంద్రప్ప, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి, అహుడా చైర్మన్ టిసి వరుణ్, తదితర కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ అనంతపురం నగర మేయర్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఐక్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. బీజేపీ అభ్యర్థి అజేష్ యాదవ్ ని కూటమి ఉమ్మడి అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే తమ విజయానికి ప్రధాన బలమని పూల నాగరాజు అన్నారు. 2024 ఎన్నికల్లో కూటమికి ప్రజలు అందించిన మద్దతు కంటే స్థానిక ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలు తమ అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి కూటమి అభ్యర్థికి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని, రాజకీయ దాడులు, బెదిరింపుల ద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు జరిగాయని ఆయన విమర్శించారు. ఇప్పుడు కూడా అలాంటి చర్యలతో రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు సహించబోరని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ఉందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పూల నాగరాజు పేర్కొన్నారు. . అనంతపురం నగర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని, మేయర్ ఎన్నికల్లో అజేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి నగర అభివృద్ధికి మరింత బాటలు వేయాలని పూల నాగరాజు కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు.


గుంతకల్లులో టీడీపీ నాయకుడు ముక్కన్న గుణశేఖర్ కి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని నేతల హామీ



గుంతకల్లు, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ముక్కన్న గుణశేఖర్ అలకపూనడంతో పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు టీడీపీ ముఖ్య నాయకులు ఆయన నివాసానికి వెళ్లి సంప్రదింపులు జరిపారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా పార్టీ వరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి గుణశేఖర్ నివాసానికి వెళ్లి ఆయనతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన అభిప్రాయాలను తెలుసుకుని, పార్టీ పరంగా ఆయనకు అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయని, పార్టీ కుటుంబంలో అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని నేతలు హామీ ఇచ్చారు. పార్టీ నాయకుల మధ్య సమన్వయం, ఐక్యతతో వనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలతో సీనియర్ నాయకులు స్వయంగా తన నివాసానికి వచ్చి చర్చలు జరపడం, అండగా ఉంటామని భరోసా ఇవ్వడంతో ముక్కన్న హర్షం వ్యక్తం చేశారు.

శిశు ఆరోగ్యశీ పెంపొందించాలి.... డి ఎం అండ్ హెచ్ ఓ



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

శిశు ఆరోగ్యం అన్నది ప్రత్యేకమైనది కాదని తల్లి ఆరోగ్యంతో అది ముడిపడి ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మాతృ శిశు ఆరోగ్యం పెంపొందించడం ద్వారా, ప్రతినెల ఆరోగ్య పరీక్ష నిర్వహణ ద్వారా రాబోవు ఆరోగ్య క్లిష్టపరిస్తున్న తొలిదశలోనే గుర్తించి చికిత్స చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఇటీవల జరిగిన 5 శిశు మరణాలపై సమీక్ష సమావేశశీ ఆయన అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో గురువారం ఉదయం జరిగింది. మాతృ శిశు మరణాలు నివారణలో మాతా శిశు ఆరోగ్య కార్డు బహుళ ప్రయోజనకారిగా ఉంటుందని దానిని ప్రతి ఆరోగ్య నిబ్బంది క్షుణ్ణంగా చదివి పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీకాల అధికారి డాక్టర్ ప్రవన్న భారతి ఎన్ హెచ్ ఎం ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి పిల్లల, వైద్య నిపుణులు చందన, డాక్టర్ హరిణి, డాక్టర్ ప్రకాష్ డిపిహెచ్ఎన్ ప్రమీల దేవి, హేమలత తదితరులు పాల్గొన్నారు

ధర్మవరంలో ఎన్డీఏ అభ్యర్థులతో కలిసి నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్







-కూటమి అభ్యర్థులతో కలిసి నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

-రాష్ట్రంలో మరియు ధర్మవరంలో ఎన్డీఏ ప్రభంజనం చూసి వైసీపీ నేతల్లో ఓటమి భయం..

-నామినేషన్ల ప్రక్రియలో అలజడి సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని కుట్ర..

-బయటి వ్యక్తులను తీసుకొచ్చి ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నాలు సాగవు..

-ధర్మవరం అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

-ధర్మవరం మున్సిపాలిటీలో ఎన్డీఏ విజయమే లక్ష్యం..

-48 వార్డుల్లోనూ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థుల విజయమే లక్ష్యం..

-మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పరిశే సుధాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం.....

-మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 18:--

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ఆదివారం ఎన్డీఏ కూటమి అభ్యర్థులతో కలిసి నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సంఘటితంగా పోటీ చేసి ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా ధర్మవరంలో నెలకొన్న ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి, ప్రజల్లో భయాందోళనలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

-ఓటమి భయంతోనే వైసీపీ నేతలు వివాదాలు సృష్టిస్తున్నారు...

రాష్ట్రవ్యాప్తంగా మున్సివల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోందని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నామినేషన్లు దాఖలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ధర్మవరంలోనూ కూటమి అభ్యర్థులు ఉత్సాహంగా నామినేషన్లు వేస్తున్నారని, ప్రజల్లో కూటమి పట్ల ఉన్న సానుకూలతను గమనించిన వైసీపీ నేతలు ఓటమి భయంతోనే వివాదాలు సృష్టిస్తూ ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితులు ఉండాలని, ప్రతి అభ్యర్థికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలన్నదే తమ విధానమని పేర్కొన్నారు. అయితే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఓటమి తప్పదనే భయంతో కొందరు వైసీపీ నేతలు దౌర్జన్యాలకు, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేయడం సరికాదన్నారు.

-నామినేషన్ పత్రాలు చించారన్న ఆరోపణలు అవాస్తవం...

వైసీపీ నేతలు నామినేషన్ పత్రాలు చించివేశారంటూ చేస్తున్న ఆరోపణలను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఖండించారు. తమకు నిజంగా నామినేషన్లు అడ్డుకోవాలన్న ఉద్దేశం ఉంటే వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే పరిస్థితి ఉండేది కాదని వ్యాఖ్యానించారు. ప్రత్యర్థి పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయడాన్ని అడ్డుకోవడం తమ విధానం కాదని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించడమే తమ ఆకాంక్షని స్పష్టం చేశారు. గతంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, నిర్బంధాలు, దౌర్జన్యాలు, అక్రమాలకు పాల్పడటం వంటి ఘటనలను ప్రజలు చూశారని గుర్తుచేశారు. అయితే కూటమి ప్రభుత్వం అలాంటి విధానాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని కోరుకుంటోందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పోటీ సహజమని, గెలుపోటములను ప్రజలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు.

-ధర్మవరం ప్రశాంతతను చెడగొట్టేందుకు బయటి వ్యక్తులతో హడావుడి...

ధర్మవరం పట్టణానికి సంబంధం లేని ఇతర గ్రామాలు, వల్లెలకు చెందిన వ్యక్తులు వచ్చి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా వివాదాలు సృష్టించాల్సిన అవసరం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. ఉద్రిక్తతలకు కారణమైన వారిలో స్థానికేతరులు కూడా ఉన్నారని ఆరోపించారు. గతంలో ధర్మవరంలో అల్లర్లు, దౌర్జన్యాలకు పాల్పడినవారు మళ్లీ వచ్చి వట్టణంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కొంతమంది వ్యక్తులపై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయని, బైండోవర్ చర్యలకు గురైనవారు, హత్య, హత్యాయత్నం వంటి తీవ్రమైన నేరాలకు సంబంధించిన ఆరోపణలు ఎదుర్కొన్నవారు ఈ ఘటనల్లో ఉన్నారని మంత్రి ఆరోపించారు. కొందరిపై వందకు పైగా కేసులు ఉన్నాయన్న సమాచారాన్ని ప్రస్తావిస్తూ, ఈ వివరాలను సంబంధిత పోలీసు రికార్డుల ద్వారా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



రాజకీయ ప్రయోజనాల కోసం అలాంటి వ్యక్తులను ముందుకు తీసుకొచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. రాజకీయాల్లో ప్రజల మద్దతు పొందడం ద్వారానే విజయం సాధించాలే తప్ప, బయటి వ్యక్తులతో అలజడి సృష్టించి ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయాలని చూడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు.

-ఆసుపత్రి వీల్‌చైర్ వ్యవహారంపై మంత్రి విమర్శలు...

ధర్మవరంలో జరిగిన ఘటనకు సంబంధించి కొందరు గాయాలయ్యాయని చెబుతూ వీల్‌చైర్లలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన తీరుపై మంత్రి సత్యకుమార్ యాదవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గాయాల తీవ్రత, ఘటనలో ఎవరి పాత్ర ఏమిటన్నది వైద్య పరీక్షలు, సంబంధిత ఆధారాలు, అధికారుల విచారణ ద్వారా తేలాల్సిన విషయమని పేర్కొన్నారు. అయితే, నడవలేని పరిస్థితిలో ఉన్నట్లు చూపిస్తూ ఆసుపత్రిలో రోగులకు ఉపయోగపడాల్సిన వీల్‌చైర్లను తీసుకెళ్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం చూస్తుంటే రాజకీయ నాటకంలా కనిపిస్తోందని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన వైద్య సదుపాయాలను రాజకీయ వివాదాల్లో భాగంగా ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిజంగా గాయాలయ్యాయా, వాటి తీవ్రత ఎంత అన్నది వైద్య ఆధారాల ద్వారా నిర్ధారణ కావాలని, ఆరోపణల ఆధారంగా వాస్తవాలు నిర్ధారించలేమని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై ఫిర్యాదు చేయడానికి చట్టబద్ధమైన మార్గాలు ఉన్నాయని, అయితే ప్రజా వైద్య సదుపాయాలకు ఆటంకం కలిగించేలా వ్యవహరించకూడదని సూచించారు. సామాన్య రోగులకు అందుబాటులో ఉండాల్సిన వీల్‌చైర్లను రాజకీయ ప్రదర్శనలో భాగంగా వినియోగించడం హాస్యాస్పదమని విమర్శించారు.

-రెచ్చగొట్టే రాజకీయాలు, హింసాత్మక ధోరణులు మానుకోవాలి...

ప్రజల్లో భయాందోళనలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేరడం లేదని గ్రహించిన కొందరు ప్రతిపక్ష నేతలు మళ్లీ దౌర్జన్యాలు, అరాచకాలకు పాల్పడుతూ పాత తరహా రాజకీయాలను తీసుకురావాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి ఘర్షణలు సృష్టించడం, హింసాత్మక రాజకీయాలకు పాల్పడటం వంటి చర్యలను ప్రజలు సహించరని హెచ్చరించారు.

మంత్రి రాంప్రసాద్ రెడ్డిని హత్య చేసేందుకు పంజాబ్ నుంచి రౌడీ, కిరాయి మూకలను తీసుకొచ్చారన్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, రాజకీయ ప్రత్యర్థులపై హింసకు పాల్పడే స్థాయికి దిగజారడం ఆందోళనకరమని సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. ఇలాంటి ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు సంబంధిత దర్యాప్తులో తేలాల్సి ఉందని, రాజకీయాల్లో హింసకు, బెదిరింపులకు స్థానం ఉండకూడదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేవారు తమ గత రాజకీయ ప్రవర్తనను కూడా గుర్తుంచుకోవాలని, ప్రజలు అన్ని పరిణామాలను గమనిస్తున్నారని అన్నారు. గతంలో ప్రజలు వైసీపీని తిరస్కరించినా ఆ పార్టీ నేతల ధోరణిలో మార్పు కనిపించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా రెచ్చగొట్టే రాజకీయాలను విడనాడి, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని హితవు పలికారు.

-అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం...

గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి వివిధ రూపాల్లో సహకరిస్తూ, నిధులు అందిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు తోడ్పడుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి వథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి ఎదురైన ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, మౌలిక సదుపాయాలను



మెరుగుపరచడం, పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు.

-ధర్మవరంలో చేనేత క్లస్టర్ నుంచి వైద్య విద్య వరకు అభివృద్ధి...

ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేత కార్మికుల అభ్యున్నతికి క్లస్టర్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ధర్మవరం చేనేత రంగానికి మరింత బలం చేకూర్చడం, కార్మికులకు మెరుగైన అవకాశాలు కల్పించడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం తమ ప్రాధాన్యతలని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్య కళాశాలను తీసుకురావడంతో పాటు, పట్టణంలోని విస్తరించిన ప్రాంతాల్లో దశాబ్దాలుగా పరిష్కారం కాని రోడ్లు, డ్రైనేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని వివరించారు. 30 నుంచి 40 సంవత్సరాలుగా సరైన రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులతో ప్రాధాన్యత క్రమంలో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ధర్మవరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

-రూ.110 కోట్లతో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళిక...

ధర్మవరంలో తాగునీటి సరఫరాకు సంబంధించిన లోడ్ సమస్యలను పరిష్కరించి ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు సుమారు రూ.110 కోట్లతో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ పనుల్లో భాగంగా ఇప్పటికే రూ.కోట్లు మంజూరయ్యాయని, మిగిలిన పనులను కూడా దశలవారీగా చేపట్టి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. తాగునీరు ప్రతి కుటుంబానికి అత్యవసరమైన మౌలిక సదుపాయమని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన నిధులు, వనుల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి వనులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చేలా ఉండాలన్నదే తమ ఆలోచనని పేర్కొన్నారు. ధర్మవరంలో చేవడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, అయితే ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని అన్నారు.

-ఎన్డీఏ కూటమి ఐక్యతే విజయానికి బలం...

మున్సివల్ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసికట్టుగా పోటీ చేస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయం సాధించారో, అదే స్ఫూర్తితో మున్సివల్ ఎన్నికల్లోనూ సంఘటితంగా పనిచేస్తామని తెలిపారు. ధర్మవరం మున్సిపాలిటీలోని 48 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యమని, స్థానిక నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం అభ్యర్థులు, వార్డుల వారీగా పరిస్థితులను సమీక్షించి తదువరి కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు.

-చైర్మన్ అభ్యర్థిగా పరిశే సుధాకర్.. భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం...

ధర్మవరం మున్సివల్ చైర్మన్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పరిశే సుధాకర్‌ను బరిలో నిలిపినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. పరిశే సుధాకర్‌ను మంచి మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా 48 వార్డుల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తారని తెలిపారు. ప్రజల మద్దతుతో ధర్మవరం మున్సిపాలిటీలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజల తీర్పే అంతిమమని, ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ధర్మవరం అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతియుత వాతావరణం తమ ప్రధాన ప్రాధాన్యతలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని, ప్రజల విశ్వాసాన్ని పొందేలా ప్రతి పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

బీజేపీ మేయర్ అభ్యర్థిగా అజేష్ యాదవ్ నామినేషన్.. మిన్నంటిన కోలాహలం

-తరలివచ్చిన రాష్ట్ర అగ్రనేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ముఖ్య నాయకులు

-కూటమి శ్రేణుల భారీ జనసందోహంతో అనంత వీధుల్లో సందడి

-వైసీపీ పుకార్లకు భారీ ర్యాలీతో సమాధానం చెప్పిన కూటమి

-అజేష్ గెలుపుకు 3పార్టీలు కలసి పని చేస్తాయి.. రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

-వైసీపీకి ఓటు వేస్తే మునిగిపోయినట్టే.. మంత్రి సత్యకుమార్

-2024కు మించిన స్ట్రైక్ రేట్ తో గెలుపు ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

-డబుల్ ఇంజన్ సర్కార్ ను ఆశీర్వదించండి.. ఎంపీ అంబికా

-అపోహలు లేవు.. మేమేంటో మా గెలుపు ద్వారా చూపిస్తాం.. అజేష్ యాదవ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురంలో కూటమి పార్టీల బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ నామినేషన్ కార్యక్రమం భారీ జనసందోహం, కోలాహల వాతావరణంలో సాగింది. ఈ నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర ఎన్నికల వరిశీలకులు వనితా శ్రీనివాసన్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, అర్బన్ పరిశీలకులు దేవేంద్రప్ప, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్, అహుడా చైర్మన్ మరియు జనసేన జిల్లా అధ్యక్షుడు టి.సి. వరుణ్ సహా కూటమి పార్టీల ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున హాజరై అజేష్ యాదవ్‌కు సంఘీభావం ప్రకటించారు. నామినేషన్ దాఖలుకు ముందు కోర్టు రోడ్డు నుండి ప్రారంభమైన భారీ ప్రదర్శన టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్ మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది. ఈ ర్యాలీలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు తరలిరావడంతో సందడి కనిపించాయి. అనంతపురం వీధులన్నీ మూడు జెండాలతో రెపరెపలాడాయి. కూటమి శ్రేణుల నినాదాలు, డప్పు వాయిద్యాల నడుమ పండగ వాతావరణం కనిపించింది. నామినేషన్ అనంతరం మూడు పార్టీల నాయకులు మాట్లాడుతూ తామంతా ఐక్యంగా అజేష్ గెలుపు కోసం పని చేస్తామని చెప్పారు.

-రాయలనీమ గాంధీ వారసత్వ నేపథ్యంతో అజేష్‌కు అవకాశం.. పీవీఎన్ మాధవ్

కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా నిలిచిన అజేష్ యాదవ్ నామినేషన్ కార్యక్రమాన్ని మూడు పార్టీల శ్రేణులు కలిసి అత్యంత అద్భుతమైన వాతావరణంలో దిగ్విజయంగా సాగిందన్నారు. అనంతపురానికి, బీజేపీకి ఎంతో చారిత్రాత్మకమైన అనుబంధం ఉందని.. రాయలసీమకు ఎనలేని సేవ చేసి, రాయలసీమ గాంధీగా పేరుగాంచిన స్వర్గీయ డీఎస్పీ రెడ్డిగారు గతంలో బీజేపీ అధ్యక్షుడిగా ఉండి నీలం సంజీవరెడ్డిని రాష్ట్రపతి చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అలాంటి గొప్ప పార్టీ నుండి, పోరాటాల కుటుంబం నుండి వచ్చిన విద్యావంతుడైన యువకుడు, యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్‌కు కూటమి తరపున మేయర్ అవకాశం కల్పించామన్నారు. యువతకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని అందిస్తోందన్నారు. అజేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు మూడు పార్టీల కార్యకర్తలు కట్టుబడి పనిచేస్తారన్నారు..

-కేంద్రం, రాష్ట్రం, స్థానికంగా ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి.. మంత్రి సత్యకుమార్

గత వైసీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తిగా తిరోగమనంలో పడిపోయిందని మంత్రి సత్యకుమార్ అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ రాష్ట్రాన్నిపురోగమనం వైపు నడిపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘం నిధుల కింద వట్టణాభివృద్ధికి ఏకంగా రూ.4.5 లక్షల కోట్లు కేటాయించిందన్నారు. కేంద్రం, రాష్ట్రం, స్థానికంగా ఒకే ప్రభుత్వం ఉంటేనే నిధులు వేగంగా వస్తాయన్నారు. ఇక్కడ వేరే వారు గెలిస్తే నిధులు వచ్చే అవకాశమే ఉండదని. వైసీపీకి వేసే ప్రతి ఓటు మునిగిపోవడానికేనన్నారు. నాడు నామినేషన్లు కూడా వేయకుండా అడ్డుకున్న అరాచకవాదులు, ఈ రోజు నీతి మాటలు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందంటూ వైసీపీ నాయకులపై నిప్పులు చెరిగారు. చెప్పుకోవడానికి ఏమీ లేకే వైసీపీ దౌర్జన్యాలకు దిగుతోందని.. ఇలాంటి వారి గురించి ప్రజలే ఆలోచించాలన్నారు. పార్టీ గుర్తు కమలం అయినప్పటికీ మూడు పార్టీలు ఒకేతాటిపై పనిచేసి అజేష్ యాదవ్‌ను గెలిపిస్తామన్నారు.

-జగన్ రెడ్డి మార్క్ అరాచకాలు సాగవు.. తాట తీస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

మా మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థి అజేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోబోతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ కంటే ఈ ఉపఎన్నికలో అంతకంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ రావడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలే స్వచ్ఛందంగా వట్టం కడతారన్నారు. 2021లో గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి తీవ్ర విధ్వంసం సృష్టించారన్నారు. ఇప్పుడు కూడా దాడులు చేసి, భయభ్రాంతులు సృష్టించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ



ఇక్కడ అధికారంలో ఉన్నది ఎన్డీఏ ప్రభుత్వమని గుర్తుంచుకోవాలని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి అరాచకాలు చేస్తే తాట తీస్తారని హెచ్చరించారు.

-100 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి విజయం ఖాయం.. ఎంపీ అంబికా

ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. కూటమి అందిస్తున్న సుపరిపాలన పట్ల ప్రజలంతా అత్యంత హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత పాలకుల అరాచకాలతో విసిగిపోయిన ప్రజలు మొన్నటి ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి అఖండ విజయాన్ని అందించారన్నారు. ఇప్పుడు జరుగుతున్న నగరపాలక సంస్థ ఎన్నికలో నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారున్నారు. అజేష్ యాదవ్ నగర ప్రజల ఆశీస్సులతో అత్యంత భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారన్నారు.

-వైసీపీ గూండాల పుకార్లకు చెక్ పడింది.. అజేష్ యాదవ్

నగర మేయర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు నాకు ఈ గొప్ప అవకాశం కల్పించిన కూటమి అధినాయకత్వానికి అజేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురంలో కూటమి పార్టీల మధ్య విభేదాలు ఉన్నాయంటూ వైసీపీ గూండాలు పెద్ద ఎత్తున అపోహలు, పుకార్లు సృష్టించారన్నారు. కానీ ఈ రోజు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపై తరలివచ్చి సృష్టించిన ఈ జనసందోహం ఆ పుకార్లకు శాశ్వతంగా చెక్ పెట్టిందన్నారు. నామినేషన్ ర్యాలీతోనే కూటమి విజయం ఖరారైందని.. కూటమిలోని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి అనంతపురం మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అందరి సహకారంతో నగర రూపురేఖలను మార్చి చూపిస్తానని అజేష్ యాదవ్ తెలిపారు.

11వ డివిజన్ బరిలో పోతుల రాజేశ్వరి, వడ్ల భావన

-పోతుల రాజేశ్వరి, వడ్ల భావనల నామినేషన్ కు ప్రజలు బ్రహ్మరథం







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురం నగర పాలక సంస్థ ఎన్నికలలో 11వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థులుగా కూటమి పార్టీల నుండి పోతుల రాజేశ్వరి వడ్ల భావనలు ఆదివారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వదకొండవ డివిజన్ అభివృద్ధికి పాటువడతామని నిత్యము ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. ఎమ్మెల్యే,ఎంపీ కూటమి పార్టీల నేతల సహకారంతో డివిజన్ ను ప్రగతి పథంలో ఉంచుతామని చెప్పారు. ఇంకా అర్హులైన పేదలకు పింఛన్లు అందేలా చేస్తామని తెలిపారు. మా డివిజన్ లో ఇళ్లు లేని వారందరికీ ఇంటి స్థలం, పక్కా ఇళ్ళు ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లి ఇళ్ళ నిర్మాణం చేయించి, అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రజలకు సేవలు అందిస్తామని అన్నారు. అల్లరి మూకల ఆగడాలను పోలీసులు సహకారంతో ఆట కట్టిస్తామన్నారు. యువత పెడదారి వడకుండా తల్లిదండ్రుల నుంచి పర్యవేక్షణ చేస్తూ చైతన్యం తీసుకొస్తామని అన్నారు. ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి, అఖండ విజయాన్ని అందించాలని కోరారు.

వైభవంగా శ్రీ జయలక్ష్మి మాత 105వ జన్మదిన వేడుకలు







-గోపూజ, పంచామృత అభిషేకం, చండీ హోమంతో ఆధ్యాత్మిక సందడి

-ఆర్ఓ వాటర్ ప్లాంట్, 24 గంటల నీటి సరఫరా ప్రారంభం.. ఉచిత వైద్య శిబిరం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

ఆధ్యాత్మికం జయలక్ష్మీపురం అక్టోబర్ 18: పూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, పూజ్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీల దివ్య ఆశీర్వాదాలతో శ్రీ జయలక్ష్మి మాత 105వ జన్మదిన వేడుకలు ఎస్‌జీఎస్ ఆశ్రమం, జయలక్ష్మీపురంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. జయలక్ష్మి మాత జన్మదిన వేడుకల్లో భాగంగా ఉదయాన్నే గోపూజ నిర్వహించారు. అనంతరం వేద పండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవార్లకు పంచామృత అభిషేకం నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం విశేషంగా నిర్వహించిన చండీ హోమంలో భక్తులు పాల్గొని లోకక్షేమం, సర్వజన సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యంజన్మదిన వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఆశ్రమంలో ఏర్పాటు చేసిన నూతన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. దీంతో ఆశ్రమానికి వచ్చే భక్తులు, సేవకులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. అదేవిధంగా ఆశ్రమంలో 24 గంటల నీటి సరఫరా సౌకర్యాన్ని ప్రారంభించారు. నిరంతర నీటి సరఫరా అందుబాటులోకి రావడంతో ఆశ్రమ కార్యకలాపాలకు మరింత సౌలభ్యం కలగనుంది. భక్తులు, వరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించారు. వైద్యులు ప్రజలకు వైద్య వరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. సేవా కార్యక్రమాల్లో భక్తులు, ఆశ్రమ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలతో ఆశ్రమ ప్రాంగణం భక్తి వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా భక్తులు శ్రీ జయలక్ష్మి మాత ఆశీస్సులు పొందుతూ "జై గురుదత్త.. శ్రీ గురుదత్త" నామస్మరణతో వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



నామినేషన్ల గడువు ముగుస్తోంది..

వెంటనే ఈసీ జోక్యం చేసుకోవాలి: జగన్

-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పునేఠాను కలిసిన జగన్

-స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యాలకు పాల్పడుతోందంటూ ఫిర్యాదు

-నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణ

-టీడీపీ కార్యకర్తలకు పోలీసులు సహకరిస్తున్నారని ఫిర్యాదు

కదిలించే వార్త, అక్టోబర్ 18 :

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార తెలుగుదేశం పార్టీ దౌర్జన్యాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠాకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఆయన ఎస్ఈసీ కార్యాలయానికి వెళ్లి ఈ మేరకు ఒక వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో తమ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు కూడా వేయనివ్వకుండా టీడీపీ నేతలు, కార్యకర్తలు భౌతికంగా అడ్డుకుంటున్నారని జగన్ ఆరోపించారు. కొన్నిచోట్ల రిటర్నింగ్ అధికారులు ఉద్దేశపూర్వకంగానే నామినేషన్ పత్రాలు స్వీకరించడానికి నిరాకరిస్తున్నారని తెలిపారు. ఈ దౌర్జన్యాలకు పాల్పడుతున్న టీడీపీ గూండాలకు పోలీసులే పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని జగన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నేటితో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఈసీ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. నామినేషన్ల ప్రక్రియ నజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో వనిచేస్తున్న రిటర్నింగ్ అధికారులు, పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జగన్ ఎన్నికల కమిషనర్‌ను కోరారు.

వెనక్కి తగ్గేదేలేదన్న మిథున్ రెడ్డి.. హైకోర్టులో వైసీపీ పిటిషన్

-పుంగనూరు నామినేషన్ల వివాదంపై హైకోర్టులో వైసీపీ పిటిషన్

-పోలీసు రక్షణ కల్పించి నామినేషన్లు వేయించాలని వినతి

-న్యాయ పోరాటం చేయడానికి కూడా సిద్ధమన్న మిథున్ రెడ్డి



కదిలించే వార్త, అక్టోబర్ 18 :

పుంగనూరు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగుతోంది. తమ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ ఏపీ హైకోర్టును వైసీపీ ఆశ్రయించింది. అభ్యర్థులకు పోలీసు రక్షణ కల్పించాలని కోరుతూ హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. నామినేషన్ల తొలి రోజైన శుక్రవారం పుంగనూరులో అధికార టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతిలో మాట్లాడిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి... అధికార పార్టీ అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. "నామినేషన్ల ప్రక్రియలో అక్రమాలను అడ్డుకోవడానికి, మా అభ్యర్థుల న్యాయమైన హక్కులను కాపాడటానికి ఎంతటి న్యాయ పోరాటానికైనా మేము సిద్ధం" అని ఆయన ప్రకటించారు. మరోవైపు, ఈ ఘర్షణల ఘటనపై పోలీసులు కేసులు నమోదు చేసి, ఎంపీ మిథున్ రెడ్డితో సహా 70 మందిని నిందితులుగా చేర్చారు. శాంతిభద్రతల దృష్ట్యా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించరాదని పోలీసులు నోటీసులు జారీ చేశారు.

ఘనంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కుమారి పూజ











-దసరా నవరాత్రులు దుర్గాష్టమిపురస్కరించుకొని ఈరోజు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సంగమేష్ నగర్ లోని శ్రీ షిరిడి సాయి దేవాలయంలో కుమారి పూజ నిర్వహించమని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్ తెలిపారు.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

వదిమంది చిన్నారులను 9 మంది నవదుర్గలుగా ఒక చిన్నారిని రాజరాజేశ్వరిగా అలంకారం చేసి వారితో పాటు ఈ సంవత్సరం అధికమాసం పురస్కరించుకొని 33 మంది ఒక్క సంవత్సరం నుండి తొమ్మిది సంవత్సరాల ఆడపిల్లలను సాంప్రదాయబద్ధంగా వసుపు, పారాణి కాళ్లకు పూసి అమ్మవారి లాగా భావిస్తూ లలిత సహస్రనామం ఖడ్గమాల ను ,కుంకుమార్చన ముత్తైదువులు నిర్వహించారు ఆనంతరం వీరందరికీ తాంబూలం అందజేశారు తొమ్మిది రకాల నైవేద్యాలు పిండివంటలతో నారాయణ సేవ నిర్వహించారు ఈ కార్యక్రమానికి శ్రీమతి వై రుక్మిణి విజయ సాయి కుమార్ మాతృమూర్తి , సౌత్ ఆఫ్రికా కు చెందిన మిత్రుడు దివాకర్ రెడ్డి అనిల్ కుమార్ తదితరులు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు వి ఆర్ నాయుడు కార్యదర్శిచంద్రశేఖర్ రెడ్డి, సాయి ట్రస్ట్ బంధం బృందం రాఘవేంద్ర రామ్మూర్తి శ్వేత భువన జ్యోతి మహిళా మండల సభ్యులు శ్రీ నృత్య కళానిలయం సంధ్యా మూర్తి శిష్యులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు

నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన స్థానిక సంస్థల ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్, ఐ.ఏ.ఎస్..



అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురం నగర పాలక సంస్థలో స్థానిక సంస్థల ఎన్నికలు – 2026లో భాగంగా నామినేషన్ల ప్రక్రియను ఆదివారం అనంతపురం జిల్లా స్థానిక సంస్థల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్, ఐ.ఏ.ఎస్ పరిశీలించారు. నగర పాలక సంస్థకు చేరుకున్న జనరల్ అబ్జర్వర్ కు కమిషనర్ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా అభ్యర్థుల నామినేషన్ల దాఖలు ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని, సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగేలా నగర పాలక సంస్థ కమిషనర్ కు పలు సూచనలను జనరల్ అబ్జర్వర్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదు..

-జిల్లా ప్రజలు గమనించాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, అక్టోబర్ 18 :

ఈనెల 19వ తేదీన సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలు మరియు మహర్నవమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం జరగదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు ఎవరూ రాకూడదని తెలిపారు. క్షేత్రస్థాయిలో కూడా పీజీఆర్ఎస్ నిర్వహించడం జరగదని తెలిపారు.

సూది మందు వికటించి వృద్ధ మహిళ మృతి---ప్రథమ చికిత్స కేంద్రం సీజ్ ప్రథమ చికిత్స పేరుతో వైద్యం అందిస్తే కఠిన చర్యలు తప్పవు- డి ఎం అండ్ హెచ్ ఓ.



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురం నగరంలోని పాత టౌన్ ప్రాంతంలో ఆర్ఎంపి వైద్యుడు వేసిన ఇంజక్షన్ వికటించి నరసమ్మ అనే వృద్ధ మహిళ మృతి చెందింది. సాయి నగర్ రెండవ క్రాస్ కి చెందిన మహిళ కీళ్ల నొప్పులు, ఆయాసం సమస్యలతో తాడిపత్రి బస్టాండ్ పరిధిలో మేఘన ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకుడు జి. రమణ వద్దకు నిన్న చికిత్స కోసం వెళ్ళింది. వ్యాధి నివారణ కోసం ఆమెకు ఇంజక్షన్ ఇచ్చిన కొద్దిసేపట్లో ఆ మహిళ మృతి చెందింది. సమాచారం అందుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆ చికిత్స కేంద్రంలో ఆలోపతి వైద్యం చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు చికిత్స కేంద్రాన్ని మూసి వేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు నీరు గంటి వీధి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగజ్యోతి, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు ఆదివారం ఉదయం అ కేంద్రాన్ని సీజ్ చేస్తూ , నిర్వాహకుడు రమణకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్రమని బోర్డులు పెట్టి ఆలోపతి వైద్యం, గ్లూకోజ్ , సలైన్ ఎక్కించడం, ఇంజక్షన్లు, మాత్రలు, స్టెరాయిడ్ ఇవ్వడం లాంటి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే సీజ్ చేయడమే కాకుండా, క్రిమినల్ చర్యలకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ పరిశీలకులు

-జి. సుబ్బరాజ్ ఐ.ఎఫ్.ఎస్

అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురం నగర పాలక సంస్థలో స్థానిక సంస్థల ఎన్నికలు – 2026లో భాగంగా నామినేషన్ల ప్రక్రియను ఆదివారం మధ్యాహ్నం అనంతపురం జిల్లా స్థానిక సంస్థల వ్యయ పరిశీలకులు జి. సుబ్బరాజ్, ఐ.ఎఫ్.ఎస్ పరిశీలించారు. అంతకుముందు నగర పాలక సంస్థకు చేరుకున్న వ్యయ పరిశీలకుల కు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా అభ్యర్థుల నామినేషన్ల దాఖలు ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని, సజావుగా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ జస్వంత్ రావుకు సూచించారు. ముఖ్యంగా ఎన్నికల్లో ఆయా అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు రోజువారి ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేలా అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్. డి .ఓ ప్రేమంత కుమార్, టి పి ఓ ఓశీకార్ , మాస్టర్ ట్రైనర్ రిటైర్డ్ ఎస్ డి సి గోవిందరాజులు ,ఆయా డివిజన్ల ఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.ఢ

శివకోటి ఆలయానికి అరుదైన గౌరవం -- ప్రత్యేక పోస్టల్ కవర్‌కు తపాలా శాఖ ఆమోదం

-అక్టోబర్ 19న సాయంత్రం 6 గంటలకు విశిష్ట ప్రముఖుల చేతుల మీదుగా ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

అనంతపురం నగరంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం శివకోటి శ్రీ మహాలక్ష్మీ శ్రీ పీఠం ఆలయంపై ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదలకు భారత తపాలా శాఖ ఆమోదం తెలిపింది. ఈ ప్రత్యేక పోస్టల్ కవర్‌ను 2026 అక్టోబర్ 19వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు శివకోటి ఆలయ ప్రాంగణంలో విశిష్ట అతిథులు, ప్రముఖుల చేతుల మీదుగా విడుదల చేయనున్నారు. అనంతపురం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ శ్రీ కె. అమర్నాథ్ మాట్లాడుతూ, శివకోటి ఆలయంపై ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కావడం ఆలయ ఆధ్యాత్మిక వైభవానికి, అనంతపురం జిల్లా ధార్మిక వారసత్వానికి లభించిన విశిష్ట గౌరవమని పేర్కొన్నారు.

-ఆధ్యాత్మిక వైభవానికి తపాలా శాఖ గుర్తింపు

శివకోటి శ్రీ మహాలక్ష్మీ శ్రీ పీఠం ఆలయం అనంతపురం ప్రాంతంలో భక్తి, ఆధ్యాత్మికత, ధార్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఆలయ ఆధ్యాత్మిక ప్రాధాన్యత, విశిష్టమైన పూజా సంప్రదాయాలు, భక్తుల విశ్వాసం, సేవా కార్యక్రమాలు ఈ క్షేత్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. శివకోటి ఆలయంపై ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కావడం ఆలయానికి లభించిన విశిష్ట గౌరవమని, అనంతపురం ప్రాంతంలోని ఆలయంపై విడుదలవుతున్న తొలి ప్రత్యేక పోస్టల్ కవర్‌గా ఇది నిలవనుందని శ్రీ కె. అమర్నాథ్ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక కవర్ ద్వారా ఆలయ ఆధ్యాత్మిక వైభవం దేశవ్యాప్తంగా ప్రజలకు పరిచయమవుతుందని, అనంతపురం జిల్లా ధార్మిక, సాంస్కృతిక వారసత్వానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

-ప్రత్యేక పోస్టల్ కవర్ ప్రతిపాదనకు ఆలయ అధికారుల ఆమోదం

శివకోటి శ్రీ మహాలక్ష్మీ శ్రీ పీఠం ఆలయ ఆధ్యాత్మిక ప్రాధాన్యతను తపాలా శాఖ ద్వారా ప్రజలకు విస్తృతంగా పరిచయం చేయాలనే ఉద్దేశంతో అనంతపురం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ శ్రీ కె. అమర్నాథ్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ (ASP) శ్రీ పి. ఉమామహేశ్వర, (BDME) శ్రీ జె. రామ్ మోహన్ రెడ్డి కలిసి ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల ప్రతిపాదనపై ఆలయ అధికారులతో చర్చించారు. సందర్భంగా ప్రత్యేక పోస్టల్ కవర్ ప్రతిపాదనను ఆలయ అధికారులకు అందజేసి, దాని ఉద్దేశ్యం, ప్రాధాన్యతను వివరించారు. ఆలయ ఆధ్యాత్మిక విశిష్టతను తపాలా కవర్ ద్వారా ప్రజలకు పరిచయం చేసే ఈ ప్రతిపాదనకు ఆలయ అధికారులు ఆమోదం తెలిపారు. అనంతరం భారత తపాలా శాఖ ఆమోదంతో ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదలకు మార్గం సుగమమైంది. ఈ ప్రతిపాదన రూపకల్పన, సంబంధిత అధికారులతో సమన్వయం ద్వారా శివకోటి ఆలయ ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఫిలాటెలీ మాధ్యమంలో ప్రజలకు పరిచయం చేసే అవకాశం ఏర్పడింది.

-రోడ్డు విస్తరణలోనూ ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా పరిరక్షణ

అనంతపురంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన సమయంలో శివకోటి ఆలయాన్ని పరిరక్షించడం ఒక విశేషమైన అంశంగా నిలిచింది. రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ఆలయానికి నష్టం కలగకుండా, ఆలయ పవిత్రతను కాపాడేందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఆలయ నిర్మాణానికి నష్టం కలగకుండా జాగ్రత్తగా ఆలయాన్ని తరలించడం ఈ క్షేత్ర ప్రత్యేకతను మరింత చాటిచెప్పింది. అభివృద్ధి పనుల మధ్య కూడా ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షించవచ్చనే విషయానికి ఈ సంఘటన ఒక విశిష్ట ఉదాహరణగా నిలుస్తోంది. అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణ సమన్వయానికి శివకోటి ఆలయం ఒక ప్రత్యేక ఉదాహరణగా నిలవడం కూడా ఈ ఆలయంపై ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదలకు ప్రాధాన్యతను చేకూర్చింది.

-విశిష్టమైన పూజలు -- ఆధ్యాత్మిక కార్యక్రమాలు

శివకోటి ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు, పౌర్ణమి కార్యక్రమాలు, మహాశివరాత్రి, దసరా, గురు పౌర్ణమి వంటి పర్వదినాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తాయి. పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలు, శ్రీ సత్యనారాయణ వ్రతం, అమ్మవారికి సమర్పించే పూజా కార్యక్రమాలు, సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆలయ విశిష్టతను చాటిచెబుతున్నాయి. భక్తి, ఆధ్యాత్మిక చింతన, సనాతన ధర్మ సంప్రదాయాల వరిరక్షణకు ఆలయం వేదికగా నిలుస్తోంది. ప్రత్యేక పర్వదినాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహిస్తూ దైవానుగ్రహాన్ని పొందుతున్నారు.

-అన్నదానం -- సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత

ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు కూడా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందించడం, భక్తుల్లో ధార్మిక చింతనను ప్రోత్సహించడం, సమాజ సంక్షేమానికి తోడ్పడడం వంటి కార్యక్రమాలు ఆలయ విశిష్టతను మరింత పెంచుతున్నాయి. ఫిలాటెలీ ద్వారా ఆలయ విశిష్టతకు జాతీయ గుర్తింపు



భారత తపాలా శాఖ ప్రత్యేక పోస్టల్ కవర్ల ద్వారా చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ప్రదేశాలు, సంస్థల విశిష్టతను ప్రజలకు పరిచయం చేస్తోంది. ఈ నేపథ్యంలో శివకోటి ఆలయంపై ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కావడం అనంతపురం జిల్లాకు గర్వకారణమని శ్రీ కె. అమర్నాథ్ పేర్కొన్నారు. ప్రత్యేక పోస్టల్ కవర్లు కేవలం తపాలా సేకరణ వస్తువులే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసే విలువైన జ్ఞాపికలుగా నిలుస్తాయని తెలిపారు. శివకోటి ఆలయ ప్రత్యేక పోస్టల్ కవర్ దేశవ్యాప్తంగా ఉన్న ఫిలాటెలీ అభిమానులకు, భక్తులకు ఆలయ విశిష్టతను వరిచయం చేయడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ ప్రత్యేక కవర్ విడుదలతో శివకోటి ఆలయ ఆధ్యాత్మిక వైభవం మరింత విస్తృతంగా ప్రజల్లోకి చేరడంతో పాటు, అనంతపురం జిల్లాలోని ధార్మిక, సాంస్కృతిక వారసత్వానికి మరింత గుర్తింపు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కార్యక్రమ వివరాలు తేదీ: 19 అక్టోబర్ 2026, సోమవారం

సమయం: సాయంత్రం 6.00 గంటలకు వేదిక: శివకోటి శ్రీ మహాలక్ష్మీ శ్రీ పీఠం ఆలయ ప్రాంగణం, బెంగళూరు రోడ్డు, అనంతపురం కార్యక్రమం: శివకోటి ఆలయ ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల విడుదల: విశిష్ట ప్రముఖుల (ణఱర్అఅస్త్రబఅంష్ఠవనణఅస్త్రఅఱ్ఘుతీఅవం) చేతుల మీదుగా ఆధ్వర్యం: భారత తపాలా శాఖ, అనంతపురం డివిజన్ ఇట్లు, శ్రీ కె. అమర్నాథ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ అనంతపురం డివిజన్

వివిధ డివిజన్ లకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు

















అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, అక్టోబర్ 18 :

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనంతపురం నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆర్వో నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న దృశ్యాలు.. కార్యాలయంలో మేయర్ మరియు వివిధ డివిజన్ లకు అభ్యర్థులు

తిరుమలలో జ్యోతుల నెహ్రూ జన్మదినోత్సవం



-వేకువజామున శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు

-వేద పండితుల ఆశీర్వచనలు

జగ్గంపేట,అక్టోబర్ 18 (కదిలించే వార్త) :



జగ్గంపేట శాసనసభ్యుడు , టీటీడీ బోర్డు సభ్యుడు , టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు తిరుమలలో ఘనంగా జరిగాయి.ముందుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు వేకువజామునే వీఐపీ విరామ సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం వేద పండితులు రంగనాయక మండపంలో స్వామివారి శేషవస్త్రం కప్పి వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేస్తూ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని దీవించారు.అనంతరం టీటీడీ బోర్డు సభ్యులు, టీటీడీ అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.అందరిపైనా ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని జ్యోతుల నెహ్రూ అన్నారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710